
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
సోమవారం | 3 | నవంబర్ | 2025 | పేజీలు : 19


# మేడారంలో ఆ మూడు కిలోమీటర్ల రోడ్డే కీలకం

ట్రాఫిక్ జామ్ లేకుండా జాతర భక్తులకు సులువుగా దర్శనం

ఆర్టీసీ బస్టాండ్ నుంచి స్తూపం వరకు నాలుగు లైన్ల రోడ్ల విస్తరణ

డిసెంబర్ చివరి నాటికి పనులు పూర్తి

రోడ్డు మధ్యలో డివైడర్లు సెంటర్ లైటింగ్ సిస్టం

91 కోట్లతో అభివృద్ధి పనులు... ముమ్మరంగా రోడ్ల అభివృద్ధి పనులు



తాడ్వాయి నవంబర్ 02మేజర్ న్యూస్ సూర్య : ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర ఈ జాతరకు తెలుగు రాష్ట్రాల నుంచి కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే జాతరకు మిగతా 2లో..

# మిత్తి మీరిన ఆగడం



2 లో

వడ్డీలతో వేధిస్తున్నారు..? మానసికంగా హింసిస్తున్నారు..?

100కు రు.4 నుంచి రు.30 దాకా ?

ఒక్కరోజుకు లక్షకు రు.1000 వడ్డీ బతికేది ఎలా?

ఆపద సమయంలో ఎవరిని ఆశ్రయించాలో తెలియక సతమతం

మండలం కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో పెరుగుతున్న వడ్డీ

వ్యాపారుల వేధింపుల బలవన్మరణాలు

సంబంధిత అధికారులు

వడ్డీ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని

కోరుతున్న ప్రజలు

## గణపురం మండలానికి పర్యాటక పటంలో ప్రత్యేక స్థానం

అందరి సహకారంతో అభివృద్ధి చేస్తాం

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

షాపింగ్ కాంప్లెక్స్ కు ఎమ్మెల్యే కలెక్టర్ ఎస్పీ ల చేతుల మీదుగాభూమి పూజ



6 లో




# మేడారంలో ఆ మూడు కిలోమీటర్ల రోడ్డే కీలకం



మొదటి పేజీ తరువాయి..

భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తుంటారు. వచ్చే ఏడాది జనవరి 28 నుంచి జరిగే మహా జాతరకు ఏర్పాట్లను చకాచకా చేస్తూ పనులు వేగవంతంగా చేపడుతున్నారు. అలాగే ప్రతి జాతర టైమ్ లో ట్రాఫిక్ జామ్ కీలకం.ఈ సమస్యను దృష్టిలో ఉంచుకొని ఈసారి ప్రభుత్వం వాటికి చెక్కుపెట్టేందుకు 91 కోట్ల రూపాయలను ఆర్ అండ్ బి ఆధ్వర్యంలో రోడ్లకు కేటాయించింది.రోడ్డు విస్తరణతో పాటు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయించింది. ఇందులో భాగంగా కోరేరియా పరిధిలోని ఆర్టీసీ బస్టాండ్ నుంచి జంపన్న వాగు స్థూపం వరకు ప్రస్తుతం ఉన్న రెండు వరుసల రోడ్డును నాలుగు వరుసలా విస్తరిస్తున్నారు.ఈ పనుల కోసం 27.5 కోట్లను కేటాయించగా ఆర్ అండ్ బీ శాఖ ఆధ్వర్యంలో టెండర్లు పిలిచి మహా జాతరను పునస్కరించుకొని ఈ జాతరకు లింకు ఉన్న ప్రతి రోడ్డును బాగు చేయనున్నారు. రోడ్లపై ఉన్న బ్రిడ్జిలను సైతం తొలగించి హై లెవెల్ వంతెనలు ఇందుకోసం మరో రూపాలు 45 కోట్లు కేటాయించారు. వీటితోపాటు 18.5 కోట్ల అభివృద్ధి పనులను రోడ్ల భవనాలు శాఖ శ్రీకారం చుట్టింది.ఈ పనులన్నీటికి డిసెంబర్ నాటికి పూర్తిచేసేలా ఏర్పాట్లు చకాచకా జరుగుతున్నాయి. మేడారం మహా జాతర జరిగే నాలుగు రోజుల్లో కోటిన్నర మందిపైగా భక్తులు సమ్మక్క సారలమ్మ ను దర్శించుకుంటారు.ఆ నాలుగు రోజుల్లో మేడారం ఆర్టీసీ బస్టాండ్ నుంచి ఐటీడీఏ క్యాంప్ ఆఫీస్ ,జంపన్న వాగు మీదుగా స్తూపం వరకు ఉన్న రెండు వరుసల రోడ్డుపై ఇసుకేస్తే రాళ్లరంతా జనం కనిపిస్తుంటారు. సుమారు మూడు కిలోమీటర్ల దూరం ఉన్న ఈ రోడ్డుపై జాతర టైంలో విపరీతమైన ట్రాఫిక్ ఉంటుంది. ప్రధానంగా ఈ రోడ్డుకు వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే మెగా హెల్త్ క్యాంపు తో పాటు ఐటీడీఏ క్యాంప్ ఆఫీస్, రెవెన్యూ పోలీస్ క్యాంపు ఆఫీసులన్నీ ఈ రోడ్డుకిరువైపులే ఉంటాయి. వివిధ రాష్ట్రాల నుంచి ఆర్టీసీ బస్సుల్లో వచ్చే భక్తులు సైతం ఇదే రోడ్డులో గద్దెల వద్దకు చేరుకుంటారు. గోవిందరాజు, పగిడిద్దరాజులను పాటు కన్నెపల్లి నుంచి సారలమ్మ చిలకలగుట్ట నుంచి సమ్మక్క కూడా ఈ రోడ్డు ద్వారానే తీసుకువచ్చి గద్దెలపై చేరుస్తుంటారు. ప్రస్తుతం ఈ రోడ్డు రెండు వరసలే ఉండడం మధ్యలో డివైడర్ లేకపోవడంతో భక్తుల రద్దీ తోపులాట ఎక్కువగా ఉంటుంది.జాతర టైంలో ఈ అత్యవసర పరిస్థితులలో రోడ్డు కూడా అంబులెన్స్ లు ,పోలీస్ వెహికల్స్, విఐపి, వీవీఐపి వెహికల్స్ సైతం ఫ్రీగా తిరగలేవు.ఈ సమస్యను పరిష్కరించాలని భావించిన రాష్ట్ర సర్కారు వచ్చే జనవరిలో జరిగే మహా జాతర రోడ్డు నాలుగు లైన్లుగా విస్తరించాలని నిర్ణయించింది. రెండు వరుసలో ఉన్న ఈ రోడ్డును నాలుగు వరుసల విస్తరించడంతోపాటు మధ్యలో డివైడర్ నిర్మించి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయనున్నారు. అలాగే భవిష్యత్తు అవసరాకు ఎంతగానో ఉపయోగపడుతుంది. రోడ్డు మధ్యలో మధ్యలో డివైడర్లు, సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయడంతో మేడారంలో ట్రాఫిక్ సమస్యను నియంత్రించడానికి రోడ్డు ఎంతవరకు ఉపయోగపడుతుంది అధికారులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి రోడ్డు విస్తరణ పనులను పరిశీలిస్తూ పనులు చేపడుతున్నారు.

## మిత్తి' మీరిన ఆగడం



దంతాలపల్లి, అక్టోబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య): అవసరాన్ని బట్టి రు.4 నుంచి రు.30 వడ్డీ,అత్యవసరం అయితే ఒక్కరోజుకు లక్షకు రు.1000 వడ్డీ అది కూడా తక్కువ గడువే ఆలోగా అసలుతో కలిపి చెల్లించారా సరే సరి..? లేదంటే ఆస్తులు తనఖా పెట్టి తీసుకున్న వేధింపులు తిప్పలు తప్పవు...? పెట్టిన గడువులోగా చెల్లించకపోతే నాన్ స్టాప్ గా ఫోన్లు, లేదంటే ఇంటికి వస్తాము,పరువు తీస్తాము అంటూ భయ భ్రాం తులకు గురి చేస్తుండడంతో తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్న సంఘటనలు మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో పెరుగుతున్నాయి.ఆపద సమయంలో ఎవరిని ఆశ్రయించాలో తెలియక,ఆత్మహత్యలే శరణ్యం అనే భావంలో అమాయకులు సతమతమవుతున్నారు. ఈ క్రమంలో మధ్యతరగతి, సామాన్యులతో పాటు చిరు వ్యాపారులు వడ్డీ వ్యాపారుల వలలో చిక్కి విలవిలలాడుతున్నారు. అధిక వడ్డీల దెబ్బతో కొందరు ఆస్తులను అమ్ముకొన్న సంఘటనలు కోకొల్లలని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏ గుర్తింపు లేకుండానే లక్షలు రూపాయలను చలామణి చేస్తున్నారని,ఇలాంటి వాటిలో కొన్ని రుణం తీసుకున్న సమయంలోనే వడ్డీ పట్టేసుకుంటున్నారని, కాగా చిరు వ్యాపారులు నిత్యం అవసరాలు ఉండడంతో వడ్డీకి తీసుకోక తప్పడం లేదని, అధిక వడ్డీలకు తట్టుకోలేక తెచ్చిన అప్పులు తీరక ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటనలు ఉన్నాయని,అధిక వడ్డీ అప్పుల బాధతో ఊళ్లను విడిచిపెట్టి వెళ్లిపోయారని, అప్పులు తీరక,వేధింపులతో దురుసుగా ప్రవర్తించడంతో అవమానంగా భావించిన పలువురు మరోచోట అధిక వడ్డీలకు తెచ్చి చెల్లించిన ఉదంతాలు ఉన్నాయని ప్రజలు చర్చించుకుంటున్నారు. అధిక వడ్డీ వ్యాపారులపై సంబంధిత అధికారులు దృష్టి సారించి కట్టడి చేసి సామాన్య, మధ్యతరగతి,చిరు వ్యాపారస్తులను కాపాడాలని కోరుతున్నారు.

**వడ్డీ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి : మండల ప్రజలు**

దంతాలపల్లి మండలంలోని ఓ గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగి అప్పులు,అధిక వడ్డీలకు,ఆర్థిక ఇబ్బందులు,వడ్డీ వ్యాపారుల వేదింపులతో గత ఏడాది ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడని.అలాగే మండల కేంద్రానికి చెందిన ఓ వ్యాపారి పురుగుల మందు తాగి,మరొకరు ఉరి వేసుకుని ఆత్మహత్యలకు పాల్పడ్డారని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వడ్డీ వ్యాపారులపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని,నిబంధనలకు విరుద్ధంగా వడ్డీ వ్యాపారం చేస్తూ అమాయకులను వేధింపులకు గురి చేస్తున్న వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, పేద,మధ్య తరగతి ప్రజల అవసరాలను ఆసరాగా తీసుకుని పలువురు వ్యాపారులు చక్రవడ్డీ రూపంలో వసూళ్లకు పాల్పడుతున్నారని, మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో వడ్డీ వ్యాపారులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## పంట నష్ట రైతులకు ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో అవగాహన

పర్వతగిరి (నవంబర్ 2) సూర్య న్యూస్ : చింత నెక్కొండ గ్రామం పర్వతగిరి మండలంలో భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న పసుపు మిరప మరియు అరటి క్షేత్రాలను డివిజన్ ఉద్యాన అధికారి సిహెచ్ రాకేష్ మరియు ఉద్యాన విస్తరణ అధికారి యు రాజర్షి క్షేత్రస్థాయిలో పరిశీలించి పంట నష్ట అంచనా మరియ తీసుకోవలసినటువంటి జాగ్రత్తలను రైతులకు వివరించడం జరిగింది.భారీ వర్షలు వలన అధిక తేమ, తడి నేల మరియు అనేక శిలీంధ్రాలు వేగంగా పెరగడం వల్ల వేరు కుళ్ళు వ్యాప్తి చెందే అవకాశం ఎక్కువగా ఉంటుంది. వర్షాకాలంలో వేరు కుళ్ళు తెగ్గులుకు ప్రధాన కారణాలు ఫైటోఫ్తోరా, పైథియం మరియు ఫ్యూసేరియం వంటి నేల ద్వారా సంక్రమించే శిలీంధ్రాల వల్ల కలుగుతుంది.నేల నీటితో నిండి ఉంటుంది మరియు సరైన డ్రైనేజీ లేకపోవడం వల్ల వేర్లు కుళ్లిపోతాయి.ఆకులు పసుపు రంగులోకి మారుతాయి,రాలిపోతాయి.నల్లగా, దుర్వాసనతో కుళ్ళిన వేర్లు.మొక్కల పెరుగుదల కుంగిపోతుంది, కొన్నిసార్లు చనిపోతాయి.వేర్లు తెగులును ఎలా నివారించాలి నేల మరియు నీటి నిర్వహణ – నీరు నిలిచిపోకుండా డ్రైనేజీ మార్గాలను సృష్టించండి.వేర్లు ఉత్తేజపరిచేందుకు పోషకాలు లేదా సూక్ష్మజీవులను ఉపయోగించండి.పై పాటుగా అమైనో , సీవెడ్, కాల్షియమ్ పిచికారీ చేయండి. వేర్లు బలహీనపరిచే రసాయన ఎరువుల (నత్రజని)



అధిక వాడకాన్ని నివారించండి.ఫంగస్ను నియంత్రణకు తగిన శిలీంద్రనాశకాలన– పొలం నుండి వ్యాధిగ్రస్తులైన మొక్కల అవశేషాలను తొలగించండి. అని సూచించారు





# సైన్యాన్ని అవమానించిన సీఎం వ్యాఖ్యలపై బీజేపీ ఆగ్రహం

### క్షమాపణలు చెప్పకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరిక

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపయ్య

### రేగొండలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

రేగొండ, నవంబర్ 02, మేజర్ న్యూస్ (సూర్య): భారత సైన్యాన్ని అవమానించిన సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, సైన్యానికి క్షమాపణలు చెప్పకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడతామని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపయ్య హెచ్చరించారు. ఆదివారం మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు బండి శ్రీనివాస్





ఆధ్వర్యంలో సిఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాపయ్య మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు దేశ సైన్యాన్ని అవమానించేలా ఉన్నాయని, ఆపరేషన్ సింధూర్ లాంటి మహోన్నత సైనిక కార్యక్రమాన్ని రాజకీయ లాభాల కోసం లాగడం తగదని విమర్శించారు. రేవంత్ రెడ్డి తక్షణమే దేశానికి, సైన్యానికి క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు దాసరి తిరుపతిరెడ్డి, కిషన్ మోర్చా అధ్యక్షులు పోల్సాని తిరుపతి రావు, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సయ్యద్ గాలిఫ్, జిల్లా నాయకులు కాంతల నారాయణరెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా నాయకులు జగ్గన్న, మండల ప్రధాన కార్యదర్శి దయ్యాల కిరణ్, మండల ఉపాధ్యక్షులు ఎల్లావుల రాజు, సర్వ్ కుమార్, మండల నాయకులు సాధు దేవేందర్, శ్రీనివాస్ గౌడ్, సత్యం గౌడ్, బీజేవైఎం నాయకులు దేశ్మీ రాజు, శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## ముమ్మరంగా పంట నష్టం అంచన

జనగామ జిల్లా సూర్యప్రతినిధి, నవంబర్ 2, మేజర్ న్యూస్ : మెంథా తుఫాన్ తాకిడికి గురై నష్టపోయిన రైతుల క్షేత్రాలను వ్యవసాయ శాఖ అధికారులు ఆదివారం జిల్లా వ్యాప్తంగా పలు రైతు క్షేత్రాలను పర్యటించారు. పంట నష్టం వివరాల నమోదు కొరకు కొత్తగా ప్రవేశపెట్టిన యాప్ ద్వారా పంట నష్టం వివరాలు రైతు వారీగా సేకరిస్తున్నారు. జిల్లాలోని అన్ని మండలాల్లో తుఫాను తాకిడికి రైతులు వరి, పత్తి పంట నష్టపోయినందున దానికి సంబంధించిన వివరాలను ప్రభుత్వ ఆదేశాల ప్రకారం క్షేత్రస్థాయిలో పర్యటించి నమోదు చేస్తున్నారు. జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోని జిల్లాలోని దేవరుప్పల మండలంలోని రామచంద్రపురం గ్రామానికి చెందిన దారపు మధు, దారపు కుమార్ కి చెందిన 6 ఎకరాల పత్తి పంటను పరిశీలించారు. పాలకుర్తి మండలం లోని లక్ష్మీనారాయణ పురం గ్రామం, గూడూరు గ్రామాలను మరియు జాఫర్గఢ్ మండలంలోని తిడుగు గ్రామంలో భారీ వర్షం మరియు నీటి ప్రవాహం కారణంగా పూర్తిగా కొట్టుకుపోయిన పంటను ఎండబెట్టడానికి ఉంచిన రైతు కడారి సమ్మయ్యతోనూ, పంట నష్టం గురించి పత్రికల్లో ప్రచురించబడిన సాగరం గ్రామానికి చెందిన రైతు తీగల శ్రీనివాస్తోనూ సంభాషించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్క నష్టపోయిన రైతును అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి అంచనా నివేదికలు తయారు చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు.



### మొంథా తుఫాను ప్రభావ వరద బాధితులకు

## ప్రభుత్వం అండగా ఉంటుంది

### ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**కేంద్ర ప్రభుత్వం తమవంతు ఆర్థిక సహాయాన్ని అందించాలని,జరిగిన నష్టాన్ని అంచనా వేయడానికి కేంద్ర బృందాలను పంపాలని కోరిన ఎమ్మెల్యే నాయిని**



హనుమకొండ, నవంబర్ 2 ,మేజర్ న్యూస్: హన్మకొండ నగరంలో మొంథా తుఫాను కారణంగా సంభవించిన నష్టం వర్ణనాతీతమని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. సుమారు 100కు పైగా కాలనీలు జలమయమై, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పిల్లలు, వృద్ధులు, మహిళలు కుటుంబాలతో సహా నీటిలో చిక్కుకుపోయిన ఈ క్లిష్ట పరిస్థితుల్లో యల్డిఆర్ఎఫ్ బృందాలు రాత్రింబగళ్ళు సహాయక చర్యలు కొనసాగిస్తున్నప్పటికీ, నీటి మట్టం ఎక్కువగా ఉండటం వల్ల పూర్తి స్థాయి సహాయం అందించడం కష్టంగా మారిందన్నారు.ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా హన్మకొండకు చేరుకుని ముంపుకు గురైన కాలనీలను పరిశీలించి, ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విన్నారని ఆయన తెలిపారు. ముంపు ప్రభావిత కుటుంబాల పునరావాసం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించనున్నదని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్టు తెలిపారు. అలాగే అన్ని శాఖల అధికారులను క్షేత్ర స్థాయిలో దింపి తక్షణ చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారని వెల్లడించారు. హన్మకొండలో చోటుచేసుకున్న ఈ భారీ విపత్తును ప్రత్యేక దృష్టితో పరిగణించి, కేంద్ర బృందాలను పంపి నష్టాన్ని అంచనా వేసి ప్రధానమంత్రి సహాయ నిధి నుండి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇళ్లను, ఆస్తులను కోల్పోయిన పేద ప్రజానీకాన్ని ఆదుకోవడం కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని కోరారు. ప్రజలు ఈ క్లిష్ట సమయంలో ధైర్యం కోల్పోకూడదని, రాష్ట్ర ప్రభుత్వం పక్షాన అన్ని రకాల సహాయక చర్యలు జరుగుతున్నాయని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. కాలనీల్లోని యువత, విద్యార్థులు ప్రభుత్వం చేపడుతున్న సహాయక కార్యక్రమాల్లో స్వచ్ఛందంగా పాల్గొని, తమ వంతు సహకారం అందించాలని ఆయన పిలుపునిచ్చారు.



## కార్తీక దీపోత్సవానికి నూనె క్యాన్ల వితరణ

గణపురం రూరల్ నవంబర్ 02 మేజర్ న్యూస్ సూర్య : ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో నవంబర్ 5వ తేదీన నిర్వహించే కార్తీక దీపోత్సవానికి జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని వంద పడకల ఆసుపత్రి శానిటేషన్ సూపర్వైజర్ జీడి రాజుకుమార్ సంధ్య దంపతులు, తెలంగాణ డయాగ్నొస్టిక్స్ లోని రేడియోగ్రాఫర్ జాన్ మనీషా ఆదివారం నూనె క్యాన్లను అందజేశారు.ఈ సందర్భంగా వారు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయానికి నూనె క్యాన్లను అందజేసిన వారికి కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.



## బీఆర్ఎస్ జెండా గద్దెను ధ్వంసం చేసి, కార్యాలయ భవనం మీద దాడి చేసిన కాంగ్రెస్ తీరును తీవ్రంగా ఖండిస్తున్నాం

### బడే నాగజ్యోతి బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి



ములుగు క్రైమ్,నవంబర్ 02 (మేజర్ న్యూస్ సూర్య): పక్కా ప్రణాళికతో బీఆర్ఎస్ కార్యాలయంపై దాడి చేసి, ఫ్లెక్సీలు చింపి, ఫర్నిచర్ ధ్వంసం చేసి నిప్పు పెట్టిన కాంగ్రెస్ గుండాలు తీరును త్రీవంగా ఖండిస్తున్నామని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి, మాజీ జెడ్పి చైర్పర్సన్ బడే నాగజ్యోతి తెలిపారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో గూండాల రాజ్యం, రౌడీయిజం పెరిగిపోయిందని కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రాష్ట్రంలో ప్రతిచోటా రౌడీల రాజ్యం నడుస్తోందని, అరాచకత్వం కొనసాగుతోందని, దీనికి చరమగీతం పాడే రోజు దగ్గర్లో ఉందని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.గత 15 రోజుల క్రితం రోడ్లు అద్వానంగా ఉన్నాయని డి ఎం ఎఫ్ టి నిధులు ఏమైనాయని మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ప్రశ్నించడంతో ఈరోజు కాంగ్రెస్ గుండాలు బిఆర్ఎస్ కార్యాలయం పై, బిఆర్ఎస్ నాయకులపై భౌతిక దాడులు చేశారని ఆమె ఆరోపించారు. ఇలాంటి దాడులు చేస్తే సహించబోమని ఆమె హెచ్చరించారు.



## వివరాల నమోదును పరిశీలించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



హనుమకొండ, నవంబర్ 2 ,మేజర్ న్యూస్ సూర్య: ఇటీవల కురిసిన భారీ వర్షాలతో హనుమకొండ లోని పలు కాలనీల్లో వరద ముంపుతో ఇండ్లు, సామగ్రి, ఇతరత్రా నష్టం కలుగగా శనివారం సర్వే బృందాలు సేకరించిన వివరాలను కలెక్టరేట్ కార్యాలయంలో కంప్యూటరీకరణ చేస్తుండగా ఆదివారం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పరిశీలించారు. డేటా ఎంట్రీ సిబ్బంది ముంపు కాలనీల్లో నష్టపోయిన వారి వివరాలను నమోదు చేస్తుండగా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. సేకరించిన అన్ని వివరాలను డేటా ఎంట్రీ చేయాలని కలెక్టర్ సిబ్బందికి సూచించారు. సర్వే వివరాలను సోమవారం నాటికి ఆన్లైన్ చేయాలన్నారు. కలెక్టర్ వెంట హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, హనుమకొండ, కాజీపేట తహసీల్దార్లు రవీందర్ రెడ్డి, భావ్ సింగ్, సంబంధిత శాఖ అధికారులు ఉన్నారు.

## నేటి ప్రజావాణి రద్దు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్, నవంబర్ 2, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ జిల్లా కలెక్టరేట్ లో సోమవారం (నేడు) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని పరిపాలన పరమైన కారణాల వల్ల రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నేడోక ప్రకటనలో తెలిపారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జిల్లావ్యాప్తంగా జరిగిన నష్టాల వివరాల సేకరణలో అధికారులు, సిబ్బంది నిమగ్నమై ఉన్నందున ప్రజావాణి ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని, కలెక్టరేట్ కు రావద్దని ప్రజలను కలెక్టర్ కోరారు.

# బాలికల మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ను తనిఖీ చేసిన కలెక్టర్

**తాజా కూరగాయలు ఆకుకూరలు వంటకాలలో ఉపయోగించాలి**

**పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రంగా ఉంచుకోవాలి**

**మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



సంగెం, నవంబర్ 02 (మేజర్ న్యూస్ సూర్య): వరంగల్ జిల్లా సంగెం మండలం గవిచర్ల గ్రామంలోని తెలంగాణబాలికల మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కిచెన్, డైనింగ్ హాల్, స్టోర్ రూం లను పరిశీలించి సదుపాయాలను గమనించారు.బియ్యం నిల్వలు, కూరగాయల నాణ్యత, సరుకుల స్టాక్ ను పరిశీలించారు. తాజా కూరగాయలు వినియోగించాలని, ఈగలు, దోమల బెడద లేకుండా పాఠశాల సముదాయాన్ని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పరిసరాల్లో గల ముళ్ల పొదలను తొలగించాలని, ఆహార పదార్థాలు కలుషితం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మెనూ పట్టికను పరిశీలించి, విద్యార్థినులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే ఏర్పాటు చేసిన ఫిర్యాదుల పెట్టెలో వేయాలని కలెక్టర్ విద్యార్థులను కోరారు.ఈ సందర్భంగా రెసిడెన్షియల్ పాఠశాలలో కావలసిన సదుపాయాల గురించి విద్యార్థులు కలెక్టర్ దృష్టికి తీసుకోరగా వెంటనే తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడి విద్య బోధన, భోజన సదుపాయం ఇతర మౌలిక వసతులు ఎలా ఉన్నాయి? ఏమైనా ఇబ్బందులు ఉన్నాయనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. వంట గదులు, మరుగుదొడ్లు, తరగతి గదులను పరిశీలించారు.కలెక్టర్ వెంట డిబిసిడిఓ పుష్పలత, తహసీల్దార్ రాజ్ కుమార్, వార్డెన్, తదితరులు ఉన్నారు..





# గోపాల్ పూర్ ఊర చెరువు కట్ట మరమ్మత్తులు పూర్తి

హనుమకొండ టౌన్, నవంబర్ 2, మేజర్ న్యూస్ సూర్య: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు హనుమకొండ గోపాల్ పూర్ ఊర చెరువులోనికి ఎగువ ప్రాంతం నుండి భారీగా వరద నీరు చేరడంతో చెరువుకట్ట తెగిపోయి కింద ఉన్న కాలనీలు నీట మునగగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశాల మేరకు సాగునీటిపారుదల శాఖ అధికారులు యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు చేపట్టారు. మరమ్మతు పనులు అన్ని ఆదివారంతో పూర్తయ్యాయి. అక్టోబర్ 29వ తేదీన తుఫాను కారణంగా కురిసిన భారీ వర్షంతో ఎగువ ప్రాంతాల నుండి గోపాల్ పూర్ ఊర చెరువు సామర్థ్యానికి మించి వరద నీరు




చేరడంతో చెరువు కట్ట తెగింది. దీంతో వివేక్ నగర్, అమరావతి నగర్, సమ్మయ్య నగర్, ఇతర కాలనీలు ముంపునకు గురయ్యాయి. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సాగునీటిపారుదల శాఖ అధికారులు తెగిన చెరువు కట్టను మట్టి, ఇసుక బస్తాలతో పూడ్చి వరద నీరు దిగువ ప్రాంతానికి వెళ్లకుండా చర్యలు చేపట్టారు. ఆదివారం సాగునీటి పారుదల శాఖ అధికారులు ఊర చెరువు కట్ట కి సంబంధించి పూర్తిస్థాయి మరమ్మత్తులు చేయించారు. చెరువు కట్ట మరమ్మత్తు, పునరుద్ధరణ చర్యలను సాగునీటి పారుదల శాఖ



అధికారులు డిఈఈ కిరణ్ కుమార్, డిఈ హర్షవర్ధన్, ఏఈ నజ్మా ఖానం క్షేత్రస్థాయిలో పనులు పూర్తయ్యే వరకు పర్యవేక్షించారు.



# నీరు కలుషితం కాకుండా తగు చర్యలు తీసుకోవాలి

### నగర మేయర్ గుండు సుధారాణి

### వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్, ధర్మసాగర్

### రిజర్వాయర్ల క్షేత్రస్థాయి సందర్శన





హనుమకొండ సూర్య ప్రతినిధి, నవంబర్ 2, మేజర్ న్యూస్: నీరు కలుషితం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. ఆదివారం హనుమకొండ పరిధి వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్,ధర్మసాగర్ రిజర్వాయర్లను మేయర్ ఆకస్మికంగా సందర్శించి నీటి సరఫరా తీరును పరిశీలించి అధికారులను అడిగి తెలుసుకుని సమర్ధవంతంగా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. తాగునీరు రంగుమారి వస్తున్నదని పలు ప్రాంతాల నుండి ఫిర్యాదులు వచ్చిన దృష్ట్యా క్షేత్ర స్థాయిలో వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్,ధర్మసాగర్ రిజర్వాయర్ ను సందర్శించి నీటిని పరిశీలించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల ఎగువ ప్రాంతాల్లో నుండి చెరువుల నీరు రిజర్వాయర్ లో ప్రవేశించడం వల్ల కొద్దిగా రంగు మారిందని, రెండు రోజుల్లో నీటి రంగు సాధారణ స్థితికి వస్తుందన్నారు. నీరు కలుషితం కాకుండా అధికారులకు తగు చర్యలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారిచేసినట్లు మేయర్ తెలిపారు.అనంతరం వివేక్ నగర్, సమ్మయ్య నగర్, అమరావతి నగర్ ప్రాంతాల్లో మేయర్ సందర్శించి మాట్లాడుతూ వరద నేపథ్యం లో అంటు వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు చేపట్టాలని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాలలో బ్లీచింగ్ పౌడర్ చల్లడం తో పాటు దోమల నివారణ చర్యలు చేపట్టి వ్యాధులు సంక్రమించకుండా చర్యలు చేపట్టాలని మేయర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, డి ఈ లు రాజ్ కుమార్, సారంగం , సానిటరీ సూపర్ వైజర్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు





## నేడు ప్రజావాణి కార్యక్రమం రద్దు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా సూర్యప్రతినిధి, నవంబర్ 2, మేజర్ న్యూస్ సూర్య: జిల్లా కలెక్టరేట్ లో సోమవారం(నేడు) నిర్వహించే ప్రజావాణి కార్యక్ర మాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో వివిధ శాఖల అధికారులు క్షేత్ర స్థాయి లో నష్ట ప్రభావం పై ప్రాథమిక అంచనా కోసం సర్వే చేస్తున్న కారణంగా ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. నేడు నిర్వహించే ప్రజావాణి రద్దు విషయాన్నీ జిల్లా ప్రజలు గమనించాలని కలెక్టర్ కోరారు.

## నేటి ప్రజావాణి రద్దు

### కమిషనర్ చాహాత్ బాజ్ పాయి



వరంగల్, నవంబర్ 2, మేజర్ న్యూస్ సూర్య: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గ్రేటర్ వరంగల్ లో జలమయమైన ప్రాంతాల్లో శానిటేషన్, పునరుద్దరణ, వాటిల్లిన నష్టం నమోదులో బల్దియా అధికారులు, సిబ్బంది నిమగ్నమై ఉన్నందున నవంబర్ 3 తేదీన (సోమవారం) జిడబ్ల్యూ ఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్ర మాన్ని రద్దు చేస్తున్నట్లుజి డబ్ల్యూఎంసీ కమిషనర్ కమిషన ర్ చాహాత్ బాజ్ పాయి నేడొక ప్రకటనలో తెలిపారు. ఇట్టి విషయాన్ని గమనించి గ్రేటర్ వరంగల్ నగర ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు బల్దియా కార్యాలయానికి రావద్దని కమిషనర్ కోరారు.

# వరద ప్రభావిత బాధితులకు అన్ని విధాల సహకారం అందిస్తాం

### నగర మేయర్ గుండు సుధారాణి

### కమిషనర్ తో కలిసి వరంగల్ లోని

### వివిధ ప్రాంతాల్లో క్షేత్ర స్థాయిలో పర్యటన

వరంగల్ టౌన్ , నవంబర్ 2 ,మేజర్ న్యూస్ సూర్య: వరద ప్రభావిత బాధితులకు అన్ని విధాల సహకారం అందిస్తామని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. ఆదివారం వరంగల్ పరిధి లోవరద ప్రభావానికి గురైన ఎన్టీఆర్ కాలనీ రామన్నపేట సంతోషిమాత కాలనీ ఫేజ్ 1 ,ఫేజ్ 2 గంగ పుత్ర కాలనీ ప్రాంతాలలో పాటు డి ఆర్ నగర్, ఎస్ ఆర్ ఆర్ తోట ప్రాంతాలలో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి క్షేత్రస్థాయిలో సందర్శించి సమర్ధవంతం గా చేపట్టుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ వరదల వల్ల నష్టపోయిన





గృహాలను గుర్తించి సంబంధిత సమాచారాన్ని నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. భారీ వర్షాల వల్ల ఏర్పడిన బురద తో పాటు చెత్త చెదారం తొలగింపు ప్రక్రియ జరుగుతున్న విధానాన్ని పరిశీలించిన మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు కొనసాగుతున్న అసెస్మెంట్ ను మేయర్ కమిషనర్ ఇరువురు పరిశీలించారు. వార్డు ఆఫీసర్లు రెవెన్యూ సిబ్బంది జరిగిన నష్టాన్ని క్షేత్రస్థాయిలో సందర్శించి అంచనా వేసి



వాస్తవ సమాచారాన్ని అందజేయాలని ఆదేశించారు. వరంగల్ ప్రాంతంలో 5 జే సిబి లు, హన్మకొండ ప్రాంతం లో 6 జేసీబీ లు, ట్రాక్టర్ ల సహాయంతో వరద వల్ల ఏర్పడిన బురదను తొలగించడం జరుగుతుందని అన్నారు. హన్మకొండ ప్రాంతం లోని ప్రగతి నగర్ , వివేక నగర్ కాలనీ ప్రాంతాల్లో పర్యటించిన మేయర్ వరద ముంపుకు గురైన ప్రాంతాలలో క్షేత్ర స్థాయిలో పర్యటించి మాట్లాడుతూ వరద ప్రభావం తో ఏర్పడ్డ బురద వ్యర్థాలను తొలగించడానికి 3 జే సి బి లు హిటాచీ యంత్రాలను వినియోగించి ట్రాక్టర్ ల ద్వారా చెత్తను తొలగిస్తున్నామని మేయర్ తెలిపారు. కార్యక్రమం లో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఎం హెచ్ ఓ డా.రాజేష్, సానిటరీ సూపర్ వైజర్ లు గోల్కొండ శ్రీను, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# గణపురం మండలానికి పర్యాటక పటంలో ప్రత్యేక స్థానం



## అన్నదాతలకు అండగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి

నల్లబెల్లి నవంబర్ 2 సూర్య మేజర్ న్యూస్ నల్లబెల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఇటీవల కురిసిన మెంత తుఫాను వర్షాల వల్ల పంటలు దెబ్బతిన్న రైతులకు నష్టపరిహారం అందిస్తామని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఎమ్మెల్యే మాధవ రెడ్డి వ్యవసాయ అధికారులతో మాట్లాడి పంట నష్టాన్ని స్వయంగా పరిశీలించి, మొక్కజొన్న మరియు వరి పంట పొలాల్లో సర్వే నిర్వహించి తక్షణమే నివేదిక సమర్పించాలని ఆదేశించినట్లు తెలిపారు. రాజకీయాల కతీతంగా పంట నష్టపోయిన ప్రతి రైతుకు,ఎమ్మెల్యే మాధవ రెడ్డి సహకారంతో నష్టపరిహారం అందించబడుతుందని తెలిపారు.ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇఫ్తార్ శేఖర్ గౌడ్,మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొమరారెడ్డి,కిసాన్ సెల్ మండల అధ్యక్షులు ఏడాకుల సంపత్ రెడ్డి,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బౌ సింగ్,బీసీ సెల్ మండల ఉపాధ్యక్షులు వైనాల పవన్, నందిగామ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు జంగిలి మోహన్, కాంగ్రెస్ నాయకుడు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

### అందరి సహకారంతో అభివృద్ధి చేస్తాం

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

### షాపింగ్ కాంప్లెక్స్ కు ఎమ్మెల్యే కలెక్టర్ ఎస్పీ ల చేతుల మీదుగాభూమి పూజ

గణపురం రూరల్ నవంబర్ 02 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండలానికి పర్యాటక పటంలో స్థానం కల్పిస్తామని ప్రజలు, అధికారులందరి సహకారంతో నియోజ కవర్గ అభివృద్ధి చేస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం గణపు రం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో రోడ్డు వెడల్పు కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేస్తున్న కాంపౌండ్ వాల్, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరేతో కలిసి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీ నగర్ జంగాలపల్లి రోడ్డుకు రూ.20 కోట్ల నిధులు, హనుమాన్ కట్ట నుండి కొత్తపల్లి వరకు రూ. 18 కోట్ల నిధులతో సీడీఎఫ్





నిధులతోపాటు కేంద్రం,నిధులతో మండల కేంద్రాన్ని టూరిజం హబ్ గా అభివృద్ధి చేస్తున్నామని కోటగుళ్ళు, రెడ్డిగుళ్లతో పాటు గణపురం టూరిజం అభివృద్ధి చేస్తున్నామన్నారు. త్వరలోనే కాటేజిలతో పాటు బోటింగ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. స్టేషన్ ఆవరణలో 2 ఎకరాల స్థలం ఉందని అందులో పోలీసుల క్వార్టర్స్ నిర్మించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ సంపత్ రావు, సీఐ కరుణకర్ రావు, ఎస్సై రేఖ అశోక్, వివిధ శాఖల అధికా రులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఫ్లాడ్ రిలీఫ్ కిడ్స్ బ్లాంకెట్స్ అందజేత

### అవసరార్థులను ఆదుకోవడంలో

### లయన్స్ ఇంటర్నేషనల్ ముందుంటుంది

### లయన్స్ ఇంటర్నేషనల్ 320జ డిస్టిక్ గవర్నర్

### చంద్రశేఖర్ ఆర్య

ములుగు క్రైమ్,నవంబర్ 02: (మేజర్ న్యూస్ సూర్య ): లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్,ఉమెన్ ఓరియంటెడ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఫ్లడ్ రిలీఫ్ సర్వీస్ ఆక్టివిటీ ద్వారా గత కొన్ని రోజులుగా అకాల వర్షాల వల్ల నష్టపోయిన నిరుపేద కుటుంబాలకు 13 రకాల వస్తువులతో కూడిన ఒక కిట్ దాదాపు 1500 విలువచేసే కిట్ బ్యాగును ఒక బ్లాంకెట్ను సుమారు 200 కుటుంబాలకు అందజేయబడినది ములుగు వెంకటాపురం గ్రామాల ప్రజలకు సర్వీస్ ఆక్టివిటీ కింద ఈ యొక్క కిట్ బ్యాక్ బ్లాంకెట్ను లయన్స్ ఇంటర్నేషనల్ 320జ డిస్టిక్ గవర్నర్ చంద్రశేఖర్ ఆర్య చేతుల మీదుగా పంపిణీ చేయబడినది. ఈ సందర్భంగా ఆర్య మాట్లాడుతూ లయన్స్ ఇంటర్నేషనల్ సంస్థ అవసరార్థులను ఆదుకోవడంలో ముందుం టుందని ఈ ప్రాంతాలలో ములుగు లయన్స్ క్లబ్ యొక్క సేవలు మరువలేని వని అవసరార్థులను ఆదుకుంటలో ముందుంటున్నారని అన్నారు. లయన్స్ క్లబ్ ములుగు ఆధ్వర్యంలో పర్మినెంట్ ప్రాజెక్టు కింద జనరిక్ మెడికల్ షాపు ఎంతో మంది పేద ప్రజలకు సర్వీస్ అందిస్తుందని అన్నారు. పిడిజి పొట్లపల్లి శ్రీనివాస్ రావు మాట్లాడుతూఎక్కడో చికాగో పట్టణంలో ప్రారంభమైన




లయన్స్ సేవా సంస్థలు ఈరోజు మారుమూల ప్రాంతాలలో కూడా సేవా




కార్యక్రమాలు కొనసాగిస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ వి డి జి హరి కిషన్ రెడ్డి, డి సి ఎస్ ఆర్ ప్రకాశం, డిసిటి సిహెచ్ రఘునాథరెడ్డి, డిస్టిక్ చీఫ్ సెక్రటరీ సర్వీస్ మార్గం ప్రభాకర్, డిసిసి జి సురేష్ కుమార్ జిఎస్టి రేవూరి రమణారెడ్డి, ఆర్ సి రాజేందర్, తిరుపతి ములుగు లయన్స్ క్లబ్ సెక్రటరీ లయన్ చుంచు రమేష్, ట్రెజరర్ ఆడెపు రాజు లిటిల్ ఫ్లవర్ స్కూల్ యజమాన్యం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.






## ముంపు ప్రభావిత ప్రాంతాల్లో జరిగిన నష్టం పై చేపట్టిన

# సర్వేను త్వరగా పూర్తి చేయాలి

**సర్వే బృందాలను ఆదేశించిన హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**పలు డివిజన్లలో విపత్తు నష్టంపై రెండో రోజు కొనసాగుతున్న సర్వే**



హనుమకొండ, నవంబర్ 2 ,మేజర్ న్యూస్ సూర్య: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ముంపునకు గురైన కాలనీల్లో జరిగిన నష్టం పై ప్రాథమిక అంచన కోసం చేపట్టిన సర్వేను త్వరగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సర్వే బృందాలను ఆదేశించారు. ఆదివారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నగరంలోని ముంపునకు గురైన పలు కాలనీల్లో జరిగిన ఇండ్లు, ఇంట్లోని సామగ్రి, వాహనాలు, తదితరాలకు నష్టం వాటిల్లగా ప్రభుత్వం నుండి పరిహారం అందించేందుకు ప్రాథమిక అంచనాకు సర్వే బృందాలు ముంపు కాలనీల్లో ఇంటింటా సర్వే నిర్వహిస్తున్నాయి. సర్వే బృందాలు ఉదయం 8 గంటల నుండి వరద ముంపునకు గురైన కాలనీల్లో ఇంటింటికి చేరుకుని ఆన్లైన్ యాప్ లో వివరాలు నమోదు చేస్తున్నారు. వరద ముంపునకు లోనైన సమ్మయ్య నగర్, అమరావతి నగర్, వివేక్ నగర్, టీవీ టవర్ కాలనీ, గుండ్ల సింగారం ఇందిరమ్మ కాలనీ, రాయపుర, ఇతర కాలనీలలో ఆన్లైన్ యాప్ ద్వారా 146 మంది సిబ్బంది 61 కాలనీల్లో జరిగిన నష్టం పై బాధిత కుటుంబాల నుండి వివరాలు నమోదు చేస్తున్నారు. జరిగిన ఆస్తి , వస్తువులు, వాహనాల వివరాలతో కూడిన ఫోటోలను ఆన్లైన్లో నమోదు చేస్తున్నారు. ముంపు కాలనీల్లో జరిగిన నష్టం వివరాల నివేదిక ఆధారంగా



బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా పరిహారం అందనుంది. సర్వే బృందాలను వీలైనంత త్వరగా వరద ముంపు ప్రభావిత కాలనీల్లో జరిగిన నష్టం పై సర్వేను పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సర్వే ప్రగతిని కలెక్టర్ ఎప్పటికప్పుడు అధికారులను అడిగి తెలుసుకుంటున్నారు. కాలనీల్లో అధికారుల సమక్షంలో క్షేత్రస్థాయిలో జరుగుతున్న సర్వేను కలెక్టర్ పర్యవేక్షిస్తున్నారు. హనుమకొండలోని రాయపురా, ఇతర కాలనీలో సర్వే బృందాలు నమోదు చేస్తున్న వివరాలను ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రోహిత్ పరిశీలించారు. అదేవిధంగా హనుమకొండ, కాజీపేట, హసన్ పర్తి తహసీల్దార్లు రవీందర్ రెడ్డి, భావ్ సింగ్, చల్లా ప్రసాద్, గ్రేటర్ వరంగల్



మున్సిపల్ కార్పొరేషన్ కాజీపేట డివిజన్ డిప్యూటీ కమిషనర్ రవీందర్ సర్వే బృందాలను మార్గనిర్దేశం చేస్తున్నారు.

### కొనసాగుతున్న సహాయక చర్యలు

తీవ్ర వరద ముంపునకు గురైన కాలనీల్లో వివిధ శాఖల ఆధ్వర్యంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. వివేక్ నగర్, అమరావతి నగర్, సమ్మయ్య నగర్, టీవీ టవర్ కాలనీ, జవహర్ కాలనీ, న్యూ శాయంపేట రోడ్డు, తదితర కాలనీల్లో వరద ఉధృతికి కొట్టుకు వచ్చిన బురద, చెత్తాచెదారాన్ని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పారిశుధ్య సిబ్బంది తొలగిస్తున్నారు. ఇండ్లతోపాటు ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల నుండి బురద మట్టిని, చెత్తా చెదారాన్ని తీసేస్తున్నారు. నీట మునిగిన కాలనీల్లో బురద మట్టి, చెత్తా చెదారాన్ని తొలగించిన తర్వాత బ్లీచింగ్ పౌడర్ ను వేస్తున్నారు. అదేవిధంగా నీరు నిలిచిన చోట దోమల లార్వా పెరగకుండా ద్రావణాన్ని స్ప్రే చేస్తున్నారు. పారిశుధ్య నిర్వహణ పనులు ముమ్మరంగా సాగుతుండగా సీఎంహెచ్వో డాక్టర్ రాజారెడ్డి, డిప్యూటీ కమిషనర్ రవీందర్, తహసిల్దార్లు పారిశుధ్య పనులను పర్యవేక్షిస్తున్నారు.

## పారదర్శకంగా వాస్తవ సమాచారాన్ని నమోదు చేయాలి

**నగర మేయర్ గుండు సుధారాణి**

**28 వ డివిజన్ లో క్షేత్ర స్థాయిలో పర్యటన**

వరంగల్ టౌన్, నవంబర్ 2 ,మేజర్ న్యూస్ సూర్య: వరద ప్రభావం వల్ల నష్టపోయిన గృహాలు, కోల్పోయిన వస్తువుల సంబంధిత వాస్తవ సమాచారాన్ని పారదర్శకం గా నమోదు చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. ఆదివారం బల్దియా పరిధి లోని 28 వ డివిజన్ లో మేయర్ క్షేత్ర స్థాయిలో సందర్శించి కొనసాగుతున్న సమాచార నమోదు ప్రక్రియ ను క్షేత్ర స్థాయి లో పరిశీలించి సమర్థవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడు తూ వరద ప్రభావం వల్ల దెబ్బతిన ప్రాంతాల స్థితి గతుల పరిశీలనలు నమోదుకు బృందాలను ఏర్పాటు చేసి శానిటేషన్ పునరుద్ధరణ తో పాటు ఆస్తి ప్రాణ నష్టం తదితర వివరాలను నమోదు చేయాలన్నారు. సమగ్ర వివరాల తో పాటు శానిటేషన్ చర్యలు, నాలాల పైన ఆక్రమణల తొలగింపు




చేపట్టడానికి సంబంధిత విభాగాలకు సూచించి పరిష్కరిస్తారని మేయర్ తెలిపారు. కార్యక్రమం లో డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి ,ఆర్ ఐ అశోక్ తదితరులు పాల్గొన్నారు.





## నష్టపోయిన రైతులకు ఆర్థికంగా సహాయం అందిస్తాం



పర్వతగిరి (నవంబర్2) సూర్య న్యూస్: ఇల్లు కోల్పోయిన వారికి ఇంది రమ్మ ఇల్లు, వరధనీరు చేరిన ప్రాంతాలవారికి 15000 అర్థిక సహాయం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ పర్వతగిరి మండల కేంద్రం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం మోంథా తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షానికి వరి, మొక్కజొన్న, పత్తి రైతులకు నష్టపరిహారం ఎకరానికి 10,000 చొప్పున ఈ ప్రజా ప్రభుత్వం రైతులకు కొంత సహాయంగా అందిస్తున్నదని శ్రీనివాస్ నాయక్ తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మన శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు నాయకత్వంలో రైతులు, రైతు కూలీలు, మరియు కౌలు రైతులను ఆదుకునే దిశగా మా ప్రభుత్వం కృషి చేస్తుందని ఇది ప్రజల ప్రభుత్వం అని అన్నారు.నష్టపోయిన రైతులను ప్రభుత్వం పరంగా ఆదుకుంటా మని, ఈ ప్రజా ప్రభుత్వంలో రైతులకు కావలసిన సబ్సిడీ విత్తనాలు ,సబ్సిడీ పనిముట్లు, రైతులకు నష్టపరిహారం నేరుగా రైతులకే వచ్చే విధంగా దళారీ వ్యవస్థ లేకుండ అందే విధంగా మన ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని శ్రీనివాస్ నాయక్ తెలిపారు. అధికారులు నష్టపోయిన రైతుల పంట వివరాలు,ఇల్లు కోల్పోయినా వారి వివరాలు సర్వే చేసి ప్రభుత్వానికి నివేదిక అంధిస్తారాని , సర్వేకు వచ్చిన అధికారులకు రైతులు, కౌలు రైతులు, ఇల్లు కోల్పోయిన వారు నష్టపోయిన ప్రతి ఒక్కరు సహకరిం చుకుంటు పరిహారాన్ని అందుకోవాలని శ్రీనివాస్ నాయక్ తెలి పారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమం రద్దు

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



హనుమకొండ, నవం బర్ 2 ,మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో సోమవారం (నేడు) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదివా రం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ శాఖ ల అధికారులు ఇటీవల కురిసిన భారీ వర్షాలతో ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలు, నష్ట ప్రభావం పై ప్రాథమిక అంచనా కోసం సర్వే చేస్తున్న కారణంగా ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు పేర్కొన్నారు. సోమవారం నాటి ప్రజావాణి రద్దు కార్యక్రమాన్ని జిల్లా ప్రజలు గమనించాలని కోరారు. వచ్చే సోమవారం యధావిధిగా ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ వెల్లడించారు.

## కాళీ అన్న కానుక అందచేసిన బీజేపీ శ్రేణులు



గీసుగొండ నవంబర్ 02 మేజర్ న్యూస్ (సూర్య)భారతీయ జనతా పార్టీ పరకాల నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డా. పగడాల కాళీ ప్రసాద్ ఆదేశాల మేరకు,శాయంపేట హావేలి బీజేపీ కార్యకర్త కందకట్ల రాజేందర్ సుభద్ర దంపతుల కుమారుడు శ్రీకాంత్ సోనుశ్రీ వివాహ వేడుకకు బీజేపీ గీసుగొండ మండల అధ్యక్షులు కొంగర రవికుమార్ హాజరై కాళీ అన్నా కానుక అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కూతురు రాజు,అసెంబ్లీ కన్వీనర్ ముల్క ప్రసాద్,పిట్టల రమేష్,జిల్లా కార్యవర్గ సభ్యుడు అల్లం కేదారి,వంగ నరేష్,బొమ్మెర రవి,మడికొండ రాము నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాపురం మత్తడి కి మరమ్మత్తులు చేసిన ఏఎమ్మార్



మల్హార్, నవంబర్ 02 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రమైన తాడిచెర్ల లోని కాపురం చెరువు మత్తడికి ఏఎమ్మార్ అధికారులు రైతల వినతి మేరకు ఆదివారం మరమ్మతు పనులు నిర్వహించారు. గత కొద్ది రోజుల క్రితం ఆయకట్టు రైతులు ఇందారపు సమ్మయ్య, రాపాక రాజు, ఇందరపు సారయ్య, ఇందరపు గట్టయ్యలు ఏఎమ్మార్ వైఎస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డిని కలిసి మత్తడి మరమ్మతులు చేయాలని వినతి పత్రం సమర్పించారు. రైతుల అభ్యర్థన మేరకు సీనియర్ జనరల్ మేనేజర్ కేఎస్ఎన్ మూర్తి ఆధ్వర్యంలో మత్తడికి మరమత్తు పనులు చేపట్టారు. దీంతో ఆయకట్టు రైతులు ఏఎమ్మార్ అధికారులకు రైతులందరి తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# నష్టపోయిన పంటల వివరాలను త్వరగా అంచనా వేసి నివేదికను అందజేయాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### వరద ముంపుతో వంగపహాడ్ పరిధిలో దెబ్బతిన్న వరి పంటను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్

హనుమకొండ సూర్య ప్రతినిధి, నవంబర్ 2, మేజర్ న్యూస్ సూర్య: మొంథా తుఫాను వల్ల భారీ వరదల కారణంగా నష్టపోయిన పంటల వివరాల అంచనాను వ్యవసాయ అధికారులు త్వరగా పూర్తి చేసి నివేదికను అందజే యాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆ శాఖ అధికారులను ఆదేశించారు. ఆదివారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం వంగప హాడ్ రెవెన్యూ గ్రామ పరిధిలో వరదలతో నష్టం జరిగిన వరి పంట పొలాల ను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వరద ముంపు ప్రభావంతో ఏయే పంటలకు ఎంతెంత నష్టం జరిగిందనే వివరాలను వ్యవసాయ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. వంగపహాడ్ రెవెన్యూ గ్రామ





పరిధిలో పంటలు నష్టపోయి పొలాల వద్ద ఉన్న వంగపహాడ్, బైరాన్ పల్లి గ్రామాలకు చెందిన పలువురు రైతులతో కలెక్టర్ మాట్లాడి జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకుని పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుం దని, అధైర్య పడొద్దన్నారు. పంటలకు జరిగిన నష్టం వివరాల నివేదికను త్వరలోనే ప్రభుత్వానికి నివేదించి పరిహారం అందే విధంగా చర్యలు చేపడతామన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులతో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ వరద ముంపుతో పంటలు నష్టపోయిన రైతుల వివరాలను సర్వే నెంబర్ల ప్రకారం అంచనా వేసి నివేదికను త్వరగా అందజేయాలన్నారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి నష్టపోయిన పంటల వివరాలను అంచనా వేసి నివేదిక ఇవ్వాలన్నారు. బైరాన్ పల్లి - వంగపహాడ్ గ్రామాల మధ్య ఉన్న రోడ్డు వరద ధాటికి దెబ్బతినగా జిల్లా కలెక్టర్ పరిశీలించి త్వరగా మరమ్మతులు పూర్తిచేసి రాకపోకలు పునరుద్ధరించాలని పంచాయతీరాజ్ శాఖ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఏడిఏ ఆదిరెడ్డి, ఏవో అనురాధ, ఏఈఓ అనూష, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# నాలా రిటేనింగ్ వాల్ నిర్మాణ పనులు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ - డా.సత్య శారద

### కాకతీయ టెక్స్ టైల్ పార్కు పరిసరాలు పరిశీలించిన జిల్లా కలెక్టర్

గీసుగొండ నవంబర్ 02 మేజర్ న్యూస్ (సూర్య): ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా గీసుగొండ మండలంలోని కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ లో వరద నీరు చేరిన పరిస్థితిని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదివారం పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ టెక్స్ టైల్ పార్క్ వద్ద గల నాలను,రాళ్ళమాటు చెరువు మత్తడిని కలెక్టర్ పరిశీలించారు.టెక్స్ టైల్ పార్క్ పరిసరాలను కలెక్టర్ పరిశీలించి వర్షపు నీరు పార్క్ ప్రాంతంలోకి ఎలా ప్రవేశించిందని, దానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకు న్నారు.రాళ్ల మాడు చెరువు, పార్కు కు పై భాగంలో ఉన్న బొల్లి కుంట, సంగెం గ్రామాల నుండి వరద నీరు ప్రవహించి టెక్స్ టైల్ పార్క్ లో చేరుకున్నదని అధికారులు వివరించారు.పరిశ్రమల కార్యకలాపాలకు అంతరాయం కలగకుం డా నాలా రిటేనింగ్ వాల్ నిర్మాణ పనులు చేపట్టుటకు చర్యలు అధికారులను సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు మరలా తలెత్తకుండా తగిన శాశ్వత చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.అనంతరం



సంగెం మండలానికి వెళ్లే రహదారిలో గల కల్వర్టును కలెక్టర్ పరిశీలించి కల్వర్టును బలోపేతం చేయుటకు మరమ్మతులు చేయాలని అధికారులకు సూచించారు.కలెక్టర్ వెంట ఇరిగేషన్ ఈఈ సునీత, ఆర్ అండ్ డిఈ, డీఈ వేణు, తాహసిల్దారులు రియాజుద్దీన్, రాజ్ కుమార్ తదితరులు ఉన్నారు.





# రైతులు అధైర్య పడొద్దు ప్రభుత్వం ఆదుకుంటుంది



### సమగ్ర పంట నష్ట సర్వేలు చేయాలి

### గుమ్మడవల్లి లో నీట మునిగిన పంటలను

### పరిశీలించిన ఎమ్మెల్యే జీఎస్సార్

టేకుమట్ల నవంబర్ 02 మేజర్ న్యూస్ సూర్య : మొంథా తుఫాన్ వల్ల ఇటీవల కురిసిన భారీ వర్షానికి రాష్ట్రవ్యాప్తంగా వరి,పత్తి, మిరప తోటలు చలి వాగు, మానేరు వాగు, పరి వాహక ప్రాంతాల్లో నీట మునిగి నష్టం వాటిల్లిన రైతులు అధైర్య పడవద్దని పంట నష్టపోయిన రైతులందరికీ ప్రభుత్వ నష్టపరిహారం ఇచ్చి ఆదుకుంటుందని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం మండలంలోని గుమ్మడవల్లి గ్రామంలో వరి పంటను భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షానికి టేకుమట్ల మండలంలోని చలి వాగు, మానేరు వాగు పరివాహ ప్రాంతాలైన సుబ్బక్కపల్లి, అంకుషాపూర్, సోమనపల్లి, రాఘవరెడ్డి పేట, గుమ్మడవల్లి, ఆసిరెడ్డిపల్లి, రామకృష్ణాపూర్ (వి ) ద్వారక పేట,కుందనపల్లి, ఏం పేడు, బూర్నాపల్లి, వెంకట్రావుపల్లి ( బి) కలికోటపల్లి గామ రైతులు నీట మునిగిన పంట పొలాలను వ్యవసాయ శాఖ అధికారులతో సమగ్ర సర్వే చేయించుకోవాలని, రైతులు ఆరుగాలం కష్టపడి పండించుకున్న పంటలు ఒక్కరోజు కురిసిన భారీ వర్షానికి మునిగి పాడైపోవడం జరిగిందని ,పంట నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుందని, రైతులు ఎవరు నిరాశ చెందకూడదని ఆయన అన్నారు. రైతులకు సంబంధించిన సర్వేలను సమగ్రంగా నిర్వహించి త్వరగా ఉన్నతాధికారులకు అందించాలని మండల వ్యవసాయ అధికారి ఎం కళ్యాణిని కోరారు. త్వరితగతిన పంట నష్టం అంచనా వేసి ప్రభుత్వం వద్దకు నివేదిక పంపి నష్ట పరిహారం అందేలా



చర్యలు చేపడతామని భూపాలపల్లి శాసనసభ్యులుభూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, వైనాల రవీందర్, యూత్ కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షులు బండ శ్రీకాంత్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కత్తి సంపత్ గౌడ్, తోట గట్టయ్య, కాంగ్రెస్ పార్టీ మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మోతె రాజమౌళి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సంగి రవి, కూర వెంకటరాజిరెడ్డి, తోడేటి కుమార్, బిక్కినేని సంపత్ రావు, చింతల స్వామి రావు, నాంపల్లి వీరేశం, శ్రీనివాసరావు, అడగాని రామారావు, నందికొండ మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

### సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనానికి యత్నం

## బిజెపి నేతలను అడ్డుకున్న పోలీసులు

చిట్యాల, నవంబర్ 2 మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో దేశ సైనికుల త్యాగాలు, పోరాటాలను రాజకీయ ఉద్దేశంగా మలుచుకొని మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఆదివారం మండల కేంద్రంలో ఆయన సీఎం దిష్టిబొమ్మ దహనానికి యత్నించారు. అక్కడే ఉన్న స్థానిక ఎస్సై శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు దిష్టి బొమ్మ దహనాన్ని అడ్డుకున్నారు. అనంతరం బిజెపి మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ 140 కోట్ల భారతీయుల ప్రజల కోసం దేశ రక్షణ కోసం అంకిత భావంతో సరిహద్దుల వద్ద ప్రాణాలు సైతం లెక్కచేయ కుండా విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. ఎన్నో త్యాగాలు చేస్తున్న సైనికులపై దేశ గౌరవం పై లెక్క లేకుండా సైనిక ఆపరేషన్ లు చేస్తుంటే ఎన్నికల ప్రచార సభలో రాజకీయ ప్రయోజనాల కోసం సీఎం రేవంత్ రెడ్డి సైనికులను అవమానకర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. దేశ సైన్యం కేవలం ప్రభుత్వానికి గర్వకారణమని అలాంటి సైన్యంపై రాజకీయ వ్యాఖ్యలు చేయడం, ముఖ్యమంత్రి స్థాయిలో సీఎం రేవంత్ రెడ్డి సైనికుల మనోధైర్యాన్ని దెబ్బతీసే విధంగా మాట్లాడడం సిగ్గు



చేటని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి వెంటనే సైనికులకు క్షమాపణ చెప్పి తన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు మైదం శ్రీకాంత్, గజనాల రవీందర్, గుండ సురేష్, మండల మొగిలి, సదానందం, రాయిని శ్రీనివాస్, చెన్నవేణి సంపత్, వివేక్, కెంసారపు ప్రభాకర్, రాజు, సింగనవేణి తిరుపతి తదితరులు పాల్గొన్నారు



### వధూవరులను ఆశీర్వదించిన పిఏసిఎస్ చైర్మన్

మల్హార్, నవంబర్ 02 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామానికి మంథిని మార్కెట్ కమిటీ డైరెక్టర్ లింగంపల్లి నర్సింగరావు - లత దంపతుల కుమారుడు వినయ్ రావు - సమత ల వివాహ మహోత్సవ కార్యక్రమానికి తాడిచర్ల పిఏసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య ఆదివారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట అడువాలపల్లి మాజీ సర్పంచ్ రాజు నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### కోట గుళ్ళు కార్తీక దీపోత్సవానికి ఆలయ నిర్వాహకులకు ఆహ్వానం



గణపురం రూరల్ నవంబర్ 02 మేజర్ న్యూస్ సూర్య : కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో ఈనెల 5 న బుధవారం సాయంత్రం కార్తీకమాస ఉత్సవాల్లో భాగంగా ఆలయ ప్రాంగణంలో నిర్వహించే కార్తీక దీపోత్సవానికి కోటగుళ్ళు ఆలయ



నిర్వహకులు పరకాల లలిత లలిత నర్సింగ్ హోమ్ నిర్వాహకులు, రంగారెడ్డి జిల్లా డిఎంహెచ్ఓ డాక్టర్ లలితాదేవి రాజేశ్వరప్రసాద్ దంపతులను కోట గుళ్ళు గోశాల నిర్వాహకులు డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ సుమతి దంపతులను కోటగుళ్ల పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షులు మామిండ్ల మల్లికార్జున్ ఆధ్వర్యంలో ఆదివారం ఆహ్వానించింది. గత 13 సంవత్సరాలుగా ఆలయంలో నిర్వహించే దీపోత్సవానికి డాక్టర్ దంపతులు తమ సహాయ సహకారాలు అందజేస్తున్నారు. 21 వేల దీపాలతో నిర్వహించే దీపోత్సవానికి హాజరుకావాలని కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆహ్వానించింది. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు అందజేశారు.



# రైతులకు అండదండగా ప్రభుత్వం



## పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరిపాటి శ్రీనివాస్ రెడ్డి

రాయపర్తి నవంబర్ 2 మేజర్ న్యూస్ సూర్య : తుఫాను ప్రభావంతో ఇటీవల కురిసిన భారీ వర్షానికి పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులందరికీ ఎకరాకు 20 వేల రూపాయల చొప్పున ప్రభుత్వం నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు పరిపాటి శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఆదివారం మండలంలోని ఉకల్ గ్రామంలోని తుఫాను దాటికి దెబ్బతిన్న పంటలను ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు పరిశీలించారు అక్కడున్న రైతులతో కలిసి మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో కష్ట నష్టాలకోర్చి రైతులు పండించుకున్న పంటలను నోటికాడికి వచ్చే దశలోనే తుఫాను దాటికి దెబ్బ తిన్నాయన్నారు దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొం టున్నారని పంట నష్టంతో రైతులు చాలా నష్టపోయారని అన్నారు అందువలన నష్టపోయిన రైతులందరినీ ఎకరాకు 20వేల రూపాయలను ప్రభుత్వం అందించి రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు ఆయన వెంట మాజీ వైస్ ఎంపీపీ ఎనగందుల యాకనారాయణ మండల నాయకులు ఎలమంచి శ్రీనివాస్ రెడ్డి లేతకుల రంగారెడ్డి గజవెల్లి ప్రసాద్ కోలా సంపత్ సంకినేని ఎల్ల స్వామి ఉబ్బని సింహాద్రి శ్రీనివాస్ చందు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.







## నష్టపోయిన వారిని ఆదుకుంటాం

## సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి, జిల్లా కలెక్టర్

నెక్కొండ,నవంబర్ 2 మేజర్ న్యూస్ (సూర్య): రైతులకు అన్ని రకాల అండదండలను ప్రభుత్వం అందిస్తున్నదని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. తుఫాను ప్రభావంతో నష్టపోయిన వారినీ ఆదుకుంటా మని స్పష్టం చేశారు .నెక్కొండ మండల కేంద్రంలోని భవాని జిన్నింగ్ మిల్లులో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, నర్సంపేట ఆర్డీఓ ఉమారాణి , టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి , నర్సంపేట మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ ,నెక్కొండ మార్కెట్ వైస్ చైర్మన్ ఎడ్ల నరేష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ , కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్, మాదటి శ్రీనివాస్, తిరుమల్ ,మండలప్రధాన కార్యదర్శి కుసుమ చెన్న కేశవులు పట్టణ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ, ఉపాధ్యక్షులు పోలిశెట్టి బాను, గరికపాటి హన్మంత్ రావు, రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి ,నర్సంపేట కోర్టు ఏజీపీ బండి శివ, మార్కెట్ డైరెక్టర్స్ రావుల మహిపాల్ రెడ్డి, దుదిమెట్ల కొమురయ్య బొమ్మెరబోయిన రమేష్, నైజాం ,కొత్తపల్లి రత్నం , మాజీ ఎంపీటీసీ బండారు పల్లి శ్రీనివాస్ రావు, సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతి రెడ్డి ,గుంటుపల్లి ప్రభాకర్ రావు ,మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు తాటిపత్రి నాగేంద్రమ్మ, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ముద్రబోయిన శ్రీకాంత్ ,బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షులు రామరాపు శిరీష రాము, నేతుల సారంగం, తాళ్లపెల్లి భాస్కర్ ,చెన్న కేశవులు, గంధం రాజు ,గందం సుధాకర్ ,మెడిద సంజీవ రెడ్డి ,రావుల రాజు ,బానోత్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

నెక్కొండ ,నవంబర్ 2 మేజర్ న్యూస్ (సూర్య):ఎక్కడున్నావ్ మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రారంభించారు. నెక్కొండ భాగ్యలక్ష్మి ఐకెపి ఆధ్వర్యంలో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద , అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి,డిఆర్డిఓ రామ్ రెడ్డి , మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి , డిసిఎస్ఓ కిష్టయ్య, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ సంధ్యారాణి , మార్కెటింగ్ జిల్లా మేనేజర్ సురేఖ , ఆర్డీవో నర్సంపేట ఉమారాణి, డిపిఎం దాసు,ఏపీఎం కిరణ్ కుమార్ఎంపీఓ దయాకర్, ఎస్ఆర్పీలు భాగ్యలక్ష్మి, రాధిక, సీసీ ఏకాంబరం వివోఏలు సతీష్, ఏకాంబరం, కమిటీ సభ్యులు, జిల్లా, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, హామాలీలు, మహిళలు పాల్గొన్నారు.అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మొ క్కలు కొనుగోలు కేంద్రాన్ని కూడా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.







# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం



## దేశ ప్రజలకు రక్షణ దళాలకు క్షమాపణ చెప్పాలి

## బిజెపి మండల అధ్యక్షులు గుర్రపు నాగరాజు గౌడ్

టేకుమట్ల నవంబర్ 02 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు గుర్రపు నాగరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు గుర్రపు నాగరాజు గౌడ్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేసిన వాక్యాలను తీవ్రంగా ఖండిస్తున్నామని, కాంగ్రెస్ పార్టీ దేశ వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని, దానికి నిదర్శనం ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వాక్యానాలు అందుకుగాను దేశ ప్రజలకు రక్షణ దళాలకు క్షమాపణ చెప్పాలని ఆయన అన్నారు. అనుచిత వ్యాఖ్యానాలన్నీ ముస్లిం ఓటు బ్యాంకు కోసమేనని, కాంగ్రెస్ పార్టీ దేశ వ్యతిరేక ఆలోచనలతో ప్రజాక్షేత్రంలో ప్రజల ద్వారా ఎన్నిసార్లు తిరస్కరణకు గురైన బుద్ధి మార్చుకోకపోవడం దురదృష్టకరమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ మండల అధ్యక్షులు దేశెట్టి గోపాల్, జిల్లా నాయకులు కూర సురేందర్ రెడ్డి, మండల



నాయకులు చాటకోళ్ల తిరుపతి, యువ మోర్చా మాజీ అధ్యక్షులు పంజాల కుమార్, బీజేవైఎం నాయకులు నువ్వు నేటి అరుణ్ కుమార్, చిట్యాల విజయ్ కుమార్, బూత్ అధ్యక్షులు కన్నూరు సదయ్య తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాను వల్ల పంటలు

# నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

టేకుమట్ల నవంబర్ 02 మేజర్ న్యూ సూర్య : ఇటీవలమొంథా తుఫాన్ వల్ల కురిసిన భారీ వర్షానికి టేకుమట్ల మండల వ్యాప్తంగా చలివాగు,మానేరు వాగు పరివాహ ప్రాంతాలలో వరి పత్తి పంట పొలాలు నీట మునిగి భారీ నష్టం వాటిల్లిందని, పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాపు 50 వేల రూపాయలు చొప్పున నష్టపరిహారం అందించి ఆదుకోవాలని బి ఆర్ఎస్ పార్టీ టేకుమట్ల మండల శాఖ డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని చలి వాగు పరి వాహక ప్రాంతాలైన సుబ్బక్కపల్లి, సోమ నపల్లి, అంకుషాపూర్ , టేకుమట్ల,రాఘవరెడ్డి పేట, గుమ్మడవల్లి,ఆసిరెడ్డిపల్లి, వెలిశాల, రామకృష్ణాపూర్ (వి), బోర్నపల్లి,వెంకట్రావుపల్లి





(బి ) గ్రామాల రైతుల పంటలు పూర్తిగా మునిగిపోయాయని, అట్టి పంటలను బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నీట మునిగిన పంటలను పరిశీలించారు.తక్షణమే సంబంధిత అధికారులు పంట నష్ట సర్వేలు చేపట్టి రైతులకు న్యాయం చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సట్ల రవి గౌడ్ , మాజీ ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరు తిరుపతి, బి ఆర్ఎస్ మండల నాయకులు బందెల నరేష్, రామకృష్ణాపూర్( వి) గ్రామ శాఖ అధ్యక్షులు అచ్చే లచ్చయ్య, ప్రధాన కార్యదర్శి లడే నవీన్, బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు ఎండి అక్రమ్, నాయకులు అల్లకొండ సారయ్య, కర్రే శ్రీనివాస్, గుంటుకు స్వామి, చెక్క ఓదెలు, కర్రే సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు



నెక్కొండ నవంబర్ 2 మేజర్ న్యూస్ (సూర్య):నెక్కొండ మండలం తోపనపల్లి గ్రామానికి చెందిన ఎనగందుల అరుణ -వెంకన్న కుమారుడు రాజశేఖర్ -లావణ్య వివాహ రిసెప్షన్ వేడుకకు టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రాహుల్ హరీష్ రెడ్డి , కాంగ్రెస్ మండల అధ్యక్షులు బక్కి అశోక్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాటి శ్రీనివాస్ మండల కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి ,నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివకుమార్, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి బొమ్మెరబోయిన రమేష్ యాదవ్ మైనార్టీ కాంగ్రెస్ పార్టీ నాయకులుషైక్ షబ్బీర్ ఎండి అన్వర్ సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతిరెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సముద్రాల కనుకయ్య అలంకానిపేట యూత్ అధ్యక్షులు కొమ్ము దయాకర్ ఎడంపాక ప్రకాశం తదితరులు పాల్గొన్నారు,

## దీపోత్సవానికి చక్రవర్తి హాస్పిటల్స్ నూనె క్యాన్ల వితరణ



గణపురం రూరల్ నవంబర్ 02 మేజర్ న్యూస్ సూర్య :కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో కార్తీకమాస ఉత్సవాలను పురస్కరించుకొని ఈనెల 5 బుధవారం సాయంత్రం నిర్వహించే దీపోత్సవానికి హనుమకొండ చక్రవర్తి హాస్పిటల్స్ నిర్వాహకులు నూనె క్యాన్లను అందజేశారు. కార్తీకదీపోత్సవానికి నూనె క్యాన్లను అందజేసిన చక్రవర్తి హాస్పిటల్స్ యాజమాన్యానికి కోట గుళ్ళ పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## అధికారులతో కలిసి రోడ్లను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు



రాయపర్తి నవంబర్ 2 మేజర్ న్యూస్ సూర్య : ఇటీవల మోంథా తుఫాన్ ప్రభావంతో భారీగా కురిసిన వర్షాల వలన మండల కేంద్రంలోని గుబ్బడి తండాలో రోడ్లు ధ్వంసం కాగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆదేశాలతో పిఆర్ అధికారులు ఆదివారం ధ్వంసమైన రోడ్లను తాత్కాలిక మరమత్తు పనులను చేయించారు. ఇట్టి పనులను మండల కాంగ్రెస్ నాయకులు పంచాయతీరాజ్ శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ ఖిఉ శంకరయ్య ృఉ గ్యానేశ్వర్ అఉ శ్రీప్రియ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఈథులకంటి రవీందర్ రేడ్డి మాజీ టీపీసీసీ కార్యదర్శి బిళ్ల సుధీర్ రెడ్డి గ్రామ పార్టీ అధ్యక్షుడు మచ్చ రమేష్ పట్టణ యూత్ అధ్యక్షుడు పీరని ప్రవీణ్ నాయకులు: గారె బిక్షపతి,గుగులోత్ నరేందర్ నాయక్,ఎండీ ఫెరోజ్,రఫిక్,సోమ్లా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో ఆటో డ్రైవర్ ఆత్మహత్య



గీసుగొండ నవంబర్ 02 మేజర్ న్యూస్ (సూర్య)ఆర్థిక ఇబ్బందులతో ఆటోడ్రైవర్ ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన 15 డివిజన్ మొగిలిచర్ల లో చోటుచేసుకుంది. మృతుడి తండ్రి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి..మొగిలిచర్ల గ్రామ శివారులోని గోపాల్ రెడ్డి నగర్ ప్రాంతానికి చెందిన ఆటో డ్రైవర్ ఇప్ప నాగరాజు (23)అదివారం తెల్లవారుజామున ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంటిముందు చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.మృతుడు నాగరాజు కు భార్య నాగరాణి (21),కుమారుడు సిద్ధు (4) ఉన్నారు.కాగా గత సంవత్సరం అప్పు చేసి కొత్తగా ఆటో కొనుక్కున్నాడు. కొంతకాలంగా ఆటో సరిగా నడువక పోవడంతో అప్పులు ఎక్కువ అవ్వడం తో భార్య భర్తల మధ్య తరచూ గొడవలు మొదలయ్యాయి.అప్పులు తీర్చే దారి లేక తీవ్ర మనస్తాపానికి గురై ఇంట్లో ఎవరు లేని సమయంలో ఆత్మహత్యకు పాల్పడ్డట్టు తెలిపాడు.

## టాటాఏసి వాహనం బోల్తా



వర్ధన్నపేట నవంబర్ 02 మేజర్ న్యూస్ సూర్య : పత్తిలోడుతో వస్తున్న టాటా ఏసి వాహనం అదుపుతప్పి బోల్తా పడిన సంఘటన అదివారం వర్ధన్నపేట మున్సిపలిటి పరిధిలోని డిసి తండాలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తొర్రురు నుండి పత్తి లోడుతో వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్లో విక్రయించడానికి వెళ్తున్న టాటా ఏసి వాహనం డిసి తండాకు చేరుకోగానే అదుపు తప్పి బోల్తాపడింది. ఘటనలో డ్రైవర్కు తీవ్రగాయాలు కావడంతో గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజిఎంకు తరలించారు.

# నాసిరకం విత్తనాలతో మోసపోయిన అన్నదాతలు




వర్ధన్నపేట నవంబర్ 02 మేజర్ న్యూస్ సూర్య : నాసిరకం వరి విత్తనాలతో మోసపోయామని అన్నదాలు ఆందోళనకు దిగిన ఘటన వర్ధన్నపేటలో చోటు చేసుకుంది. మున్సిపలిటి పరిధిలోని డిసి తండాకు చెందిన సుమారు పది మంది రైతులు వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఓ ఫర్టిలేజర్ షాప్లో విత్తనాలు కొనుగోలు చేశారు. పంట కోసే సమయానికి దిగుబడి రాకపోవడంతో రైతులు ఆందోళన బాట పట్టారు. గింజ శాతం తక్కువ ఉండి తాలు శాతం ఎక్కువ ఉన్న విత్తనాల కారణంగా తాము నష్ట పోయామని సదరు ఫర్టీలైజర్ యాజమనితో వాగ్వాదానికి దిగారు. తక్కుల పెట్టుబడితో ఎక్కువ లాభం వస్తుందని నమ్మించి ఓ పట్టణ కేంద్రానికి చెందిన ఓ ఎరువుల షాపు యాజమాని అంటగట్టి తమను నిండా ముంచారని అన్నదాతలు వా పోయారు. నష్టపోయిన తమను అటు అధికారులు పట్టించుకోక ఫర్టిలైజర్ నిర్వహకులు దాటి వేసేందుకు ప్రయత్నం చేశారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. నకిలి విత్తనాలతో



మోసపోయిన తమకు న్యాయం చేయడంతో పాటు రైతుల అమాయకత్వాన్ని అసరాగా చేసుకోని నకిలీ వితనాలు అంటగట్టిన ఫర్టిలేజర్ నిర్వహకులపై చర్యలు తీసుకోవాలని ఈ సం దర్భంగా అన్నదాతలు డిమాండ్ చేశారు.

# కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### ఫ్యాక్స్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు

జఫర్ గడ్, నవంబర్ 2 మేజర్ న్యూస్ సూర్య : ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జఫర్గడ్ మండల ఫ్యాక్స్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు అన్నారు. ఆదివారం మండలంలో ఐకెపి ఆధ్వర్యంలో తీగారం, సూరారం, రఘునాథ్ పల్లి, ఉప్పుగల్, తిమ్మంపేట, పిఏసిఎస్ ఆధ్వర్యంలో హిమ్మత్ నగర్, తమ్మడపల్లి జి, ఓబులాపురం, జఫర్ గడ్, కూనూర్ గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాలతో ఆయన మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని దళారులకు అమ్మకుండా నేరుగా ఐకేపీ కేంద్రాల్లో ధాన్యం విక్రహించి ఏ గ్రేడ్ కు రూ.2,389, బీ గ్రేడ్ కు రూ.2,369 మద్దతు ధర పొందాలని సూచించారు. కేంద్రాల్లో రైతులకు అసౌకర్యం కలగకుండా తగిన వసతులు కల్పించడంతో పాటు కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లర్లకు తరలించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు అన్నబోయిన బిక్షపతి, గుజ్జారి రాజు, కాంగ్రెస్



పార్టీ జిల్లా నాయకులు కుల మోహన్రావు, మండల యాదగిరి, పో రెడ్డి సత్యనారాయణ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఇల్లందుల బాబు, భూక్య సురేష్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు సిహెచ్ కృష్ణమూర్తి, పొన్నాల నాగరాజు, గోనె జైపాల్ రెడ్డి, ఏపీఎం కుమారస్వామి, సీసీలు మెరుగు నర్సింగం, పరశురాములు, తార సూరారం కొనుగోలు కమిటీ మెంబర్స్ బాదావత్ విమల ఓరుగంటి సునీత నూనె రజిత ఓరుగంటి మౌనిక , తీగారం కొనుగోలు కమిటీ మెంబర్స్ , వెంకటమ్మ బుజ్జమ్మ రాజమ్మ రేణుక రజిత మామ నోట్లో పెట్టావా గుర్తుపెట్ట తదితరులు పాల్గొన్నారు.





## హిందూ,ముస్లిం ఐక్యతను కాంక్షిస్తూ

# చలో హైదరాబాద్

**- 8, 9 తేదీల్లో ఎల్బీనగర్ లో జరిగే జైహో జాతీయ సమ్మేళనానికి తరలిరావాలని ప్రజలకు జైభారత్ పిలుపు**

కొడకండ్ల నవంబర్ 2 మేజర్ న్యూస్ (సూర్య) : హిందూ ముస్లిం ఐక్యతను కాంక్షిస్తూ హైదరాబాదులోని ఎల్బీనగర్లో జరిగే జైహో మూడవ జాతీయ సమ్మేళనానికి తరలిరావాలని పిలుపునిస్తూ జనగామ జిల్లా కొడకండ్ల మండల కేంద్రంలో జైభారత్ ఎస్సి పోరాట వేదిక రాష్ట్ర కన్వీనర్ శ్రీను నాయక్ , తెలంగాణ ఉద్యమకారుడు మాజీ మండల కో ఆప్షన్ నెంబర్ ఎండి నసిరుద్దీన్. ఆధ్వర్యంలో ఈనెల 8 తేదీన జరిగే హిందూ ముస్లిం సమైక్యత ప్రదర్శన, 8,9 జరిగే జైహో జాతీయ సమ్మేళనం కరపత్రాలు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జై భారత్ జాతీయ ఉపాధ్యక్షుడు గుండ వెంకన్న పాల్గొని మాట్లాడుతూ నేడు మతోన్మాదం విలయతాండవం చేస్తుందని, అన్ని రకాల మతోన్మాదాలను తుదముట్టిస్తూ హిందూ, ముస్లిం



ఐక్యతను సాధించడమే లక్ష్యంగా ఈ జాతీయ సమ్మేళనం జరుగుతుందని అన్నారు.గాంధీ, గఫార్ ఖాన్ లు చూపిన బాటలో పయనించాలని పిలుపునిచ్చారు. స్వామి వివేకానంద చెప్పినట్టు వేదాంతమేధస్సు ఇస్లాం శరీరంతో కూడిన మహోజ్వల భారతదేశాన్ని చూడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎండిఅజార్.ఎండి అజార్అలీ,కుమార్ స్వామి. తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక మాసం ఎంతో పవిత్రమైనది

**- ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్**

**- ఉసిరి తోటలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం**



కేసముద్రం,నవంబర్ 2: కార్తీక మాసం ఎంతో పవిత్రమైనదని మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. ఆదివారం కేసముద్రం మండలం బిచ్చా నాయక్ తండా గ్రామ సమీపంలోని ఉసిరి తోటలో మహబూ బాబాద్ కు చెందిన మహా లక్ష్మి గణపతి సేవా ట్రస్ట్ కు సంబంధించిన 108 జంటలు కార్తిక మాస పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మురళి నాయక్ హాజరై మాట్లాడుతూ... సత్యనారాయణ స్వామి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఉసిరి తోటలో సామూహిక వ్రతాలు ప్రధానంగా కార్తీక మాసంలో జరిగే ప్రత్యేక పూజలలో ఒక భాగంగా ఉంటాయని,హిందూ సంప్రదాయంలో ఉసిరి చెట్టును పవిత్రత, ఆయురారోగ్యం కలిగించే శక్తిగా భావిస్తారని ఎమ్మెల్యే అన్నారు. కార్తీక మాసంలో ఉసిరి చెట్టు చుట్టూ సామూహికంగా ప్రదక్షిణలు చేయడం, వ్రతాలు చేయడం ఒక సంప్రదాయంగా ఉందని ఎమ్మెల్యే మురళి నాయక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం మరియు దాతల

# సహాయం కోసం ఎదురుచూపు

**- కరెంట్ షాక్ చారి కుటుంబాన్ని ఆగం చేసింది**

**- దిక్కు తోచని స్థితిలో భార్య పిల్లలు**



కొడకండ్ల నవంబర్ 2 మేజర్ న్యూస్ (సూర్య) : కొడకండ్ల మండలంలోని ఏడునూతల గ్రామానికి చెందిన బుల్లోజు నరసింహా చారి కుటుంబాన్ని ఏడేళ్ల క్రితం జరిగిన ఒక కరెంట్ ప్రమాదం తీవ్ర దారిద్ర్యంలోకి నెట్టివేసింది. ఆ కుటుంబానికి ఆధారం, ఇంటి పెద్దయిన నరసింహచారి, హైదరాబాద్లో కరెంట్ పనులు చేస్తుండగా బలమైన విద్యుత్ షాక్కు గురయ్యాడు.

మంచానికే పరిమితం: ఈ ప్రమాదం కారణంగా నరసింహ చారి యొక్క నాడీ వ్యవస్థ పూర్తిగా దెబ్బతిని, గత ఏడేళ్లుగా ఆయన మంచానికే పరిమితమయ్యారు. రెక్కాడితే గాని డొక్కాడని ఆ నిరుపేద కుటుంబానికి అప్పటి నుంచి సంపాదన పూర్తిగా ఆగిపోయింది. వారికి సొంత భూమి కూడా లేదు.

దుర్భర జీవనం: భర్త నరసింహచారి ఆలనా పాలనా చూసుకుంటూ ఆయన భార్య ఇంటి వద్దనే ఉండాల్సి రావడంతో, ఆ కుటుంబం ప్రస్తుతం తినడానికి తిండి లేక, రేకుల షెడ్లో అత్యంత దుర్భరమైన జీవితాన్ని గడుపుతోంది.

చిన్నారికి చర్మ వ్యాధి: చారికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు: శ్రీవిద్య (12) మరియు శ్రీజ (10). చిన్నారి శ్రీజ చర్మ వ్యాధితో బాధపడుతోంది. తండ్రి మంచాన పడటం, సంపాదన లేకపోవడంతో ఆ పాపకు సరైన వైద్యం చేయించే స్థోమత లేక తల్లిదండ్రులు అల్లాడిపోతున్నారు.

ప్రభుత్వం, దాతల సహాయం కోసం విజ్ఞప్తి: మానవతా దృక్పథంతో దాతలు మరియు ప్రభుత్వం స్పందించి ఈ నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని, ముఖ్యంగా చిన్నారి శ్రీజ చర్మ వ్యాధి వైద్యానికి తక్షణ సహాయం అందించాలని కుటుంబసభ్యులు మరియు గ్రామస్తులు కన్నీటి పర్యంతమవుతూ వేడుకుంటున్నారు. సహాయం చేయాలనుకునే దాతల కోసం వివరాలు:

ఈ కుటుంబానికి సహాయం చేయాలనుకునే ఉదారవంతులు, దాతలు కింద పేర్కొన్న వివరాలకు తమ సహాయాన్ని పంపి ఆదుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు: ఫోన్ పే నంబర్: 8179197618, బ్యాంక్ ఖాతా నంబర్: 37881415533.




## గంగపుత్ర సంఘం బలోపేతానికి కృషి చేస్తా

**- నూతన కమిటీ ఎన్నిక**

**- జిల్లా అధ్యక్షుడు దేశబోయిన రాధాకృష్ణ**







మహబూబాబాద్, నవంబర్ 02మేజర్ న్యూస్(సూర్య): గంగపుత్ర సంఘం బలోపేతానికి కృషి చేస్తానని ఆ సంఘం నూతన జిల్లా అధ్యక్షులు దేశబోయిన రాధాకృష్ణ అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని గంగపుత్ర సంఘం భవనంలో గంగపుత్ర ఫిషర్ మాన్ సంఘం ఎన్నిక నిర్వహించారు.ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు గా దేశబోయిన రాధాకృష్ణ,జిల్లా ప్రధాన కార్యదర్శి గా పోక్కుల శ్రీనివాస్, కోశాధికారిగా శ్రీకాంత్ లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ గంగపుత్రులకు సమస్యలను పరిష్కరించేందు కృషి చేస్తానని తెలిపారు.ప్రభుత్వం గంగపుత్రులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు.నా పై నమ్మకంతో తన ఎన్నికకు సహకరించిన సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## తండ్రిని కోల్పోయిన రెండు కుటుంబాలకు

# సమ్మిగౌడ్ ఫౌండేషన్ చేయూత

- లకావత్ ఈర్య, శంకర్‌ల మరణం బాధాకరం
- సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ చిలువేరు సమ్మయ్య గౌడ్
- ఈర్య కుటుంబాన్ని పరామర్శించి 75 కేజీల బియ్యం,నిత్యావసర వస్తువులు, శంకర్ కుటుంబానికి రూ.4 వేలు అందజేసిన సమ్మిగౌడ్



కేసముద్రం, నవంబర్ 2: కేసముద్రం మండలం పెద్దమోరి తండాకు చెందిన లకావత్ మంగమ్మ భర్త లకావత్ ఈర్య ,లకావత్ శంకర్ లు ఇటీవల మృతి చెందగా విషయం తెలిసిన వెంటనే సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ఈర్య కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపి,ఈర్య చిత్ర పటం వద్ద నివాళులర్పించి, అదేవిధంగా లకావత్ శంకర్ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపి,వారి ఇరువురి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వారికి మనోధైర్యాన్ని కల్పించారు. అనంతరం ఈర్య కుటుంబానికి 75 కేజీల బియ్యం నిత్యావసర వస్తువులను,లకావత్ శంకర్ కుటుంబానికి రూ.4 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. సమ్మిగౌడ్ తనకున్న దానిలో కేసముద్రం మండలంలో ఇలాంటి ఎన్నో భీద కుటుంబాలకు అండగా నిలుస్తూ వారికి మనోధైర్యాన్ని కల్పిస్తున్న సందర్భాలను తండా వాసులు గుర్తు చేస్తూ సమ్మిగౌడ్ సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో గుగులోత్ హుస్సేన్ నాయక్, లక్ష్మణ్ నాయక్,మాజీ ఎంపీటీసీ ధరావత్ బాలునాయక్, దోజర్ వెంకన్న, వెంకన్న, రెడ్యా, శ్రీను,శంకర్,ప్రవీణ్, యాకూబ్,కంటిపూడి అరుణ్,అందే గురువయ్య, బండారి ప్రభాకర్,శీలం యాకన్న, ఉదయ్ కుమార్, గంధసిరి నరేష్, యాకన్న, మంగ్యా , నరేష్,ప్రసాద్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుపాన్ నిండా ముంచింది



### - ప్రభుత్వం నష్టపరిహారం వెంటనే అందించాలి

దంతాలపల్లి,నవంబర్ 2 మేజర్ న్యూస్ (సూర్య):మొంథా తుఫాన్ కారణంగా గత నెల 29న రోజంతా ఏకతాటిగా కురిసిన వర్షానికి వాగులు వంకలు పొంగి పొర్లాయి. పంట పొలాలను వరద నిండా ముంచింది.. వరి పత్తి మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నాయి. పాలేరు వాగు ఉప్పొంగి ప్రవహించడంతో మండలంలోని పెద్దముప్పారం, ఆగాపేట, కుమ్మరికుంట్ల, నిదానపురం, రేపోని గ్రామాల రైతుల పొలాలు విపరీతంగా దెబ్బతిన్నాయి. రేఖ తండాకు చెందిన బానోతు రమేష్ 11 ఎకరాలను కౌలుకు తీసుకొని వరి పంట వేశాడు. పెద్దముప్పారం గ్రామానికి చెందిన ప్రసాద్,శ్రీనివాస్,వెంకన్న రైతులు కూడా కౌలుకు తీసుకొని వరి పంట వేశారు. చేతి కందిన పంటను వరద నీరు ముంచడంతో పైరు నెల వాలింది.ధాన్యం నల్లబడి మొలకెత్తుతుందని విలపిస్తున్నారు. పంట దెబ్బతిన్న రైతులకు ప్రభుత్వం పంట నష్ట పరిహారాన్ని వెంటనే ఇచ్చి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.





## బియ్యం, నిత్యావసర సరుకుల పంపిణీ



కేసముద్రం,నవంబర్ 2: కేసముద్రం బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు, కేటీఆర్ సేన జిల్లా అధ్యక్షులు వాంకుడోత్ తరుణ్ నాయక్ తన పుట్టినరోజు సందర్భంగా ఆదివారం దివ్య కృప వెల్ఫేర్ సొసైటీ విద్యార్థులకు 25 కిలోల బియ్యం,నిత్యావసర సరుకులు,పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా తరుణ్ నాయక్ మాట్లాడుతూ పుట్టిన రోజున విద్యార్థులను కలవడం, విద్యార్థులకు బియ్యం నిత్యావసర సరుకులు,పండ్లు అందజేయడం,విద్యార్థుల మధ్యన తన పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. అదేవిధంగా తరుణ్ నాయక్ కు విద్యార్థులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## అసైన్డ్ భూములు సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలివ్వాలి



కేసముద్రం,నవంబర్ 2: కేసముద్రం మండలం, వెంకటగిరి గ్రామంలో ఆదివారం అసైన్డ్ భూములకు పట్టాలు లేని రైతుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంసీపీఐయు పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగ సంక్షేమమే మా ధ్యేయమని చెప్పుకుంటు న్నది కాని ఆచరణలో చూపెట్టడం లేదని,నిజంగా రైతాంగం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి గనుక ఉన్నట్లయితే గత 50 సంవత్సరాల కాలం నుండి అసైన్డ్ భూములను సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలు ఇవ్వాలని అన్నారు. భూపట్టాలు సాధించేంత వరకు సమరశీల పోరాటాలు చేపడతామని ఆయన తెలియజేశారు. భూమి పట్టాలు లేనటు వంటి రైతులందరూ సమిష్టిగా కదిలి రావాలని, రాష్ట్ర ప్రభుత్వాన్ని ఉద్యమాల ద్వారా కదిలించాలని ఆయన పిలుపునిచ్చారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు రావాలన్నా, బ్యాంకు రుణాలు ఇవ్వాలన్న, భూమి పట్టాలు కీలకమని వాటిని సాధించేంతవరకు గ్రామ గ్రామాన ఉద్యమ కమిటీలు వేస్తామని, మడమ తిప్పని పోరాటా లు చేపడతామని కంచ వెంకన్న తెలిపారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కంచ రమేష్, ఉపాధ్యక్షులుగా జాటోతు రవి, కార్యదర్శిగా బట్టమేకల రాజు,సహాయ కార్యదర్శిగా భూక్య శ్రీను, కోశాధికారిగా కంచ గౌరయ్య, కార్యవర్గ సభ్యులుగా దుబాకుల యాదగిరి, ఆగే శ్రీను, విజయ్, బాదావత్ శంకర్ ను ఎన్నుకున్నట్లు వెంకన్న తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



కేసముద్రం,నవంబర్ 2: కేసముద్రం మున్సిపల్ కేంద్రంలోని హరిహర గార్డెన్ నందు గోపాల వెంకట్ రెడ్డి, దేవేంద్ర, మంకు చంద్రా రెడ్డి నిర్మల ల కుమార్తె కుమారుడు తిలక్ రెడ్డి ,మేఘన రెడ్డి ల వివాహానికి ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించారు. వివాహం మన సంస్కృతిలో ఎంతో ప్రాముఖ్యత కలిగిన పర్వదినమని, ఇది రెండు కుటుంబాలను ఒక్కటిగా కలిపే పవిత్ర బంధమని పేర్కొన్నారు. వధూవరులు తమ వైవాహిక జీవితంలో పరస్పర విశ్వాసం, ప్రేమ, సమన్వయం వంటి విలువలను పాటించి, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్,యాదగిరి,గోపాల శ్రీనివాస్ రెడ్డి,రాజా నాయక్ పట్టణ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలి

**- పాకిస్తాన్ దేశాన్ని పొగుడుతూ ఆపరేషన్ సిందూర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే దేశ ప్రజలకు,దేశ సైనికులకు క్షమాపణలు చెప్పాలి**

**- బీజేపీ మండల అధ్యక్షులు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి**



ఆత్మకూరు నవంబరు 02, మేజర్ న్యూస్ (సూర్య): భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఆత్మకూరు మండల కేంద్రంలో మండల అధ్యక్షులు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇటీవల జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ పాకిస్తానోడు ముడ్డి మీద తంతే అని మాట్లాడి మన భారత సైన్యాన్ని అవమానించి పాకిస్తాన్ ను పొగుడుతూ మన భారత ఆర్మీ ని అవమానించినందుకు నిరసనగా ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకోవడంతో జాతీయ రహదారిపై బైఠాయించి భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేస్తూ రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి మీరు కనీసం ఒక్క రోజైనా బార్డర్లో ఉండి చూడండి వారు మన కోసం కుటుంబాలను ప్రాణాలను సైతం లెక్క చేయకుండా దేశసేవలో నిమగ్నమై దేశాన్ని కాపాడుతుంటే ఈరోజు మీరు ఇంత స్వేచ్ఛగా పాకిస్తానీలను పొగుడుతూ మాట్లాడుతున్నారంటే అది కూడా భారత్ రక్షణ దళ బిక్షే, జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఒక వర్గం ఓట్ల కోసం పాకిస్తాన్ ను పొగుడుతూ నోటికొచ్చిన మాటలు మాట్లాడకండి. భారత సైన్యాన్ని కించపరిచినట్టు మాట్లాడితే కన్నతల్లిని అవమానించినట్టే ఎలక్షన్లో గెలుపు ఓటములు సహజం అంతమాత్రాన భారతదేశాన్ని భారత సైన్యాన్ని కించపరిచినట్టు మాట్లాడితే ఊరుకునేది లేదు తక్షణమే దేశ ప్రజలకు దేశ రక్షణ దళాలకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు గట్టు వేణు గౌడ్ ,మాజీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం, ప్రధాన కార్యదర్శి రవ్వ శివప్రసాద్ ,కిసాన్ మోర్చా నియోజక వర్గ కన్వీనర్ వంగాల బుచ్చిరెడ్డి, జిల్లా నాయకులు బయ్య రాజు బీజేవైఎం మండల అధ్యక్షులు ప్రదీప్ రెడ్డి ,ఊగ సాయి కృష్ణ ,మండల ఉపాధ్యక్షులు పిసాల సాంబయ్య, భూత్ అధ్యక్షులు నకినబోయిన రమేష్ ,కుక్కల కుమారస్వామి ,బయ్య శ్రీనివాస్ ,బండి శ్రావణ్ కుమార్ ,చెంచు రవి ,బత్తిని రాజశేఖర్ ,వేముల సాయిరెడ్డి ,భయ్యా కుమార్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## అయ్యప్ప సేవా సమితి చేయూత



కొత్తగూడ, నవంబర్ 02 (మేజర్ న్యూస్ (సూర్య) : మండలంలోని కిస్టాపురం గ్రామంలో ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందిన తోటి అయ్యప్పస్వామి బుర్క ప్రశాంత్ కుటుంబ సభ్యులకు అయ్యప్ప సేవ సమితి ఆధ్వర్యంలో 10,000 ఆర్థిక సహాయం అందించి తమ సంతాపాన్ని తెలియజేశారు. అనంతరం శ్రీ గోవర్ధన్ గురుస్వామి, అయ్యప్ప స్వాముల ఆలోచనల మేరకు ప్రశాంత్ కుటుంబానికి వారి ఇంటికి అవసరమైన గోడలను నిర్మించేందుకు అయ్యప్ప సేవ సమితి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు వాసం వీరస్వామి, యాదగిరి కిరణ్ కుమార్, అజ్మీరా రాజన్న, వట్టం సుదర్శన్, వేయికండ్ల జితేందర్, మల్లెల వీరస్వామి,వాసం సురేష్, గుగులోత్ వీరన్న, డాక్టర్ కృష్ణ, వాసం వెంకన్న, బాణోత్ నరేష్, అజ్మీరా రమేష్ నాయక్, తో పాటు అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ స్కాలర్షిప్, రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలి

**- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పట్ల మధు**




మహబూబాబాద్ నవంబర్ 02మేజర్ న్యూస్(సూర్య): రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ ను తక్షణమే విడుదల చేయాలని ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి పట్ల మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం స్కాలర్షిప్ లు విడుదల చేయాలని కోరుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ముందు గెదేకు వినతి పత్రం ఇచ్చి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం స్కాలర్షిప్ లు విడుదల చేయకుండా విద్యార్థులతో చెలగాటమాడుతుందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు, పెండింగ్ లో స్కాలర్షిప్ లు, ఫీజు రీయింబర్స్మెంట్ ను విడుదల చేస్తామని హామీ ఇచ్చి విస్మరించిందని విమర్శించారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్ స్కాలర్షిప్ లను, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు భాషపాక పవన్ ,గుండ్ల రాకేష్ పట్టణ నాయకులు వంశీ వరుణ్ ప్రకాష్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## షకీల్‌కి ఆర్థిక సహాయం అందజేసిన ఆకుతోట

**- అండగా ఉంటా అధైర్యపడకు**

**- మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకుతోట సతీష్**



నెల్లికుదురు,నవంబర్,2మేజర్ న్యూస్(సూర్య) అనారోగ్య బాధితుడికి అండగా ఉంటానని అధైర్య పడవద్దని కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడుఆకుతోట సతీష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రానికి చెందినఎం.డి.షకీల్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ తీవ్ర ఇబ్బందులు పడుతుండగావిషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఆకుతోట సతీష్ మానవతా దృక్పథంతో స్పందించి, హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందజేశారు.ఆయన వ్యక్తిగతంగా షకీల్ ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొనిఎల్లప్పుడూ అండగా ఉంటాను,ధైర్యంగా ముందుకు సాగండి" అంటూ మానసిక ధైర్యాన్ని కల్పించారు.ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కట్టుబడి ఉండడం ద్వారా ఆకుతోట సతీష్ ప్రజా సేవ పట్ల తన అంకితభావాన్ని మరోసారి చాటి చెప్పారు.ఈ కార్యక్రమంలో మద్ది రాజేష్,వెన్నం క్రాంతి, కొంపల్లి శ్రీశైలం, బొల్లు లింగమూర్తి గార్లు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం





నర్సింహులు పేట నవంబర్ 2 సూర్య మేజర్ న్యూస్. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసిన బిజెపి నాయకులు. ఆదివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో వారు మాట్లాడుతూ జూబ్లిహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో దేశ సైన్యంపై, కేంద్రప్రభుత్వం బీజేపీ పార్టీపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను బిజెపి పార్టీ నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు సూరబోయిన సతీష్ మాట్లాడుతూ తమ పార్టీపై చేసిన వ్యాఖ్యలను వెనుకకు తీసుకొని క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అధికార దుర్వినియోగంతో జూబ్లిహిల్స్ ఎన్నికల్లో ప్రజలకు మాయమాటలు చెప్పి గెలిచేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. కార్యక్రమంలో మండలం ప్రధాన కార్యదర్సులు ఏరా నాగి కుమారస్వామి, అలకుంట్ల జంపయ్య, మండల ఉపాధ్యక్షులు మెరుగు యాకయ్యగౌడ్, నిలకుర్తి సత్యనారాయణ రెడ్డి, సీనియర్ నాయకులు దాసరి వీరన్న,గండి రమేష్, కాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు

## కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటాం



ఆత్మకూరు నవంబరు 02, మేజర్ న్యూస్ (సూర్య): ఆదివారం పెద్దాపూర్ గ్రామానికి చెందిన దళిత మోర్చా నాయకులు కోడెపాక రాజు తల్లి కోడెపాక నర్సమ్మ అనారోగ్యంతో మృతిచెందగా తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా.సిరంగి సంతోష్ కుమార్ ఆర్థిక సహాయం పంపగా బిజెపి మండల అధ్యక్షులు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి నర్సమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు గట్టు వేణు గౌడ్ ,మాజీ మండల అధ్యక్షులు సదానందం ,నకినబోయిన రమేష్, కొమ్ముల ప్రవీణ్ ,వేల్పుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# విశ్వ క్రీడా వేదికలే ఆర్చర్లగోల్ కావాలి

- పుట్ట శంకరయ్య
- ఆర్చరీ స్టేట్ మీట్ కు వేదికగా మారిన నెల్లికుదురు జడ్పీహెచ్ఎస్ పాఠశాల



నెల్లికుదురు నవంబర్2 మేజర్ న్యూస్ (సూర్య) ఆర్చరీ క్రీడాకారులుపట్టు విడవని లక్ష్యంతో ముందుకు సాగాలని,విశ్వ క్రీడ వేదికలే ఆర్చర్ల గోల్ కావాలనిఆర్చరీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అభివృద్ధి కమిటీ మెంబర్ పుట్టశంకరయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోనిజడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలోఫిజికల్ డైరెక్టర్ ఐలయ్య అధ్యక్షతనఎస్ జి ఎఫ్ స్టేట్ లెవెల్ ఆర్చరీ పోటీలనునిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆర్చరీ అభివృద్ధి కమిటీమెంబర్ పుట్ట శంకరయ్య ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ వివిధ జిల్లాల నుండి వచ్చిన ఆర్చరీ క్రీడాకారులుఅనుకున్నవిజయం సాధించడానికి తగిన సమయం కేటాయించి శ్రమించాలని అన్నారు. విలువిద్యలో అత్యుత్తమ భవిష్యత్తు ఉందనిసరైన విధంగా ఉపయోగించుకోవాలని అన్నారు.స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆర్చరీ స్టేట్ లెవెల్ కాంపిటేషన్లో నైపుణ్యత కనబరిచి ఒలంపిక్స్ వరకు ప్రతిభ చాటాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ఆర్చరీ గోల్డ్మెడలిస్ట్ నానావత్ రవీందర్,కాంపిటేషన్ అబ్జర్వర్ పిరియానాయక్,ఎస్ జి ఎఫ్ జిల్లా సెక్రెటరీ సత్యనారాయణ,సీనియర్ జర్నలిస్ట్ తేజావత్ రవి నాయక్,వివిధ జిల్లాల నుండి వచ్చిన కోచ్ లు, ఫిజికల్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.





# కోతుల సమస్యను పరిష్కరించాలని నిరసన





దంతాలపల్లి,నవంబర్ 2 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండల కేంద్రంలో కోతుల సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ఆదివారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. కోతుల సమస్య తీవ్రంగా ఉన్నదని ఇళ్లలోని వస్తువులతో పాటు పొలాల్లోని పంటలను కోతులు నాశనం చేస్తున్నాయని, పంటను కోతుల బెడద నుండి కాపాడుకోలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా పంచాయతీ అధికారులు వెంటనే కోతుల బెడదను నివారించాలని డిమాండ్ చేశారు.

# తక్షణమే చెరువు మరమ్మత్తులు చేపట్టాలి

- ముదిరాజ్ మహాసభల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నీలం దుర్గేష్



నెల్లికుదురు నవంబర్ 2 మేజర్ న్యూస్(సూర్య) మత్స్యకారుల జీవితాలు పూర్తిస్థాయిలో దిగజారిపోయాయని,తెగిపోయిన చెరువు మరమ్మతులు చేపట్టి ప్రభుత్వం వారిని కాపాడాలని ముదిరాజ్ మహాసభల ప్రధానకార్యదర్శి నీలందుర్గేష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో ముదిరాజ్ మహాసభలమండల అధ్యక్షులు కుక్కలఐలయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన అత్యవసర సమావేశానికి ముఖ్య అతిథులుగా తెలంగాణరాష్ట్ర ముదిరాజ్ మహాసభల ప్రధాన కార్యదర్శి నీలందుర్గేష్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తెగిపోయినటువంటి రాజులకొత్తపెల్లి చెరువురావిరాల పెద్ద చెరువులు తక్షణమే మరమత్తు చేయాలని, లేకుంటే మత్స్యకారుల జీవనాధారమైన చెరువు తెగిపోవడం వల్ల మత్స్యకారులు ఆర్థికంగా చితికి పోతున్నారని ఇప్పటికైనా తక్షణమే మరమ్మతులు చేపట్టాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమానికి మానుకోట ముదిరాజ్ మహాసభల అధ్యక్షులు జిల్లా సహదేవ్, డిసిసి చైర్మన్ శ్రీరామగిరి గుండావెంకన్న,బండారుమల్లన్న,ఆవులవెంకన్న,నారాబోయినమల్లయ్య,మల్లంఐలయ్య,మందఅశోక్, తోట రమేష్, వద్దినరేష్, గువ్వ శ్రీను బిక్షపతి,యాకతం,ఉప్పలయ్య పాల్గొన్నారు.

# నష్టపోయిన పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలన

- డీఏవో అంబికా సోని





దేవరుప్పుల నవంబర్ 02 మేజర్ న్యూస్ (సూర్య): ఇటీవల మొంథా తుఫాన్ ప్రభావం వల్ల ఈదురు గాలులతో కురిసిన భారీ వర్షాలకు పంట నష్టం జరిగిన రైతులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని డీఏవో అంబికా సోని అన్నారు. ఆదివారం దేవరుప్పుల మండలంలోని రామచంద్రపురం గ్రామానికి చెందిన రైతులు ధరగాని మధు దరగాని కుమార్ లకు చెందిన చేతికొచ్చిన పత్తి, వరి పంటలు భారీ వర్షాలకు వరదలకు పూర్తిగా నీట మునిగి నష్టపోయారనే సమాచారం తెలుసుకొని క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి నష్టపోయిన రైతుల పంటల వివరాలను సేకరించడం జరిగిందని డిఏవో అంబికా సోని అన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో నష్టపోయిన పంటల వివరాలను క్షేత్రస్థాయిలో సందర్శించి సేకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ఏఈవో సంతోష్ రైతులు ఉన్నారు.

# పుట్టినరోజు వేడుకలకు హాజరైన మోకుదెబ్బ రమేష్ గౌడ్

నర్సంపేట నవంబర్ 02 మేజర్ న్యూస్ (సూర్య): బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు, మోకుదెబ్బ జిల్లా సలహాదారులు సొల్తీ ఇందిర - సారయ్య గౌడ్ ల పుత్రుడు సొల్తీ అనూష -అనిల్ గౌడ్ దంపతుల కూతురు శతాక్షి గౌడ్ మొదటి పుట్టినరోజు వేడుకల నర్సంపేట పట్టణం లోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఆదివారం జరిగింది. ఈ వేడుకలకు గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ హాజరై చిన్నారి శతాక్షి గౌడ్ ను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శి గోడిశాల సదానందం గౌడ్,కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్,రామగోని సుధాకర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి శీలం వీరన్న గౌడ్,జర్నలిస్ట్ లు కామగోని శ్రీనివాస్ గౌడ్, రడం శ్రీనివాస్ గౌడ్, కారుపోతుల విజయ్ కుమార్ గౌడ్,బూర వేణు గౌడ్,వడ్లకొండ పవిత్ర న్ గౌడ్, తాళ్ల పెల్లి చంద్రమౌళి గౌడ్,డివిజన్ అధ్యక్షులు కందుల శ్రీనివాస్ గౌడ్, బూర వెంకటేశ్వర్లు గౌడ్, కక్కెర్ల అశోక్ గౌడ్, ఊడ్గుల శ్రీనివాస్ గౌడ్, గంధం చంద్ర మౌళి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# పెద్దమ్మ తల్లి దేవాలయంలో పూజలు నిర్వహించిన ఎంపీ



హాసన్ పర్తి,నవంబర్ 2, మేజర్ న్యూస్ (సూర్య) : హసన్పర్తి పెద్దమ్మతల్లి దేవాలయం 5వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు శీలం పృథ్వీరాజ్, మాజీ అధ్యక్షులు పెద్దమ్మ నరసింహారావు, పిట్టల కుమారస్వామిలు ఎంపీనీ పూర్ణకుంభంతో ఆహ్వానించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ..కార్తీక మాసం భక్తులకు అత్యంత ప్రీతికరమైన మాసమని అన్నారు. పెద్దమ్మతల్లి ఆశీస్సులతో ప్రజలు, ముదిరాజ్ కులస్తులు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు కనపర్తి కిరణ్, పెద్దమ్మ రాం నర్సింలు మాట్లాడుతూ దేవాలయాలు హిందువులకు శాంతి, విశ్వాసానికి చిహ్నం అని, కార్తిక మాసంలో జరిగే అత్యంత పవిత్ర గల ఉత్సవాలుగా భావించారు. గత 5 సంవత్సరాల నుంచి ప్రతి ఏటా ముదిరాజ్ సంఘం కులదైవమైన పెద్దమ్మ తల్లికి కళ్యాణం జరిపించి బోనాలతో ఊరేగించి కులదైవంతో గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో, ఆరోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ దేవాలయాలము పూజలు, నైవేద్యాలు సమర్పించడానికి వచ్చే భక్తులకు, సందర్శకులకు నిత్య తెరిచిఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కనపర్తి కిరణ్, జన్ను రవీందర్,పుల్ల రవీందర్,పెద్దమ్మ నరసింహ రాములు, వింజమూరీ వెంకటేశ్వర్లు, వీసం సురేందర్ రెడ్డి, వేల్పుల సంపత్ యాదవ్, గొర్రె కిరణ్ కుమార్, బిగుల్ల సురేష్, పల్లెపు అనుష,వేల్పుల సాంబయ్య, వల్లాల గంగాధర్, మొగిలి, గరిగే రాజు, ఆకుతోట రాజేందర్, సతీష్, ముదిరాజ్ కుల సంఘ పెద్దలు, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.



# గ్యాస్ లీక్‌తో చెలరేగిన మంటలు

- తప్పిన పెను ప్రమాదం
- గ్యాస్ సిలిండర్‌ను బయటపడేసిన ఇంటి యజమాని
- ఇద్దరికీ తీవ్ర గాయాలు
- మెరుగైన వైద్యం కోసం హన్మకొండకు తరలింపు



పాలకుర్తి నవంబర్ 02 మేజర్ న్యూస్ (సూర్య) : గ్యాస్ సిలిండర్ సరిగా పనిచేయక పోవడంతో గ్యాస్ లీకై మంటలు చెల్లరేగడంతో ఇంటి యజమానితో పాటు మరో చిన్నారికి తీవ్రంగా గాయాలైన సంఘటన ఆదివారం పాలకుర్తి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. భాధితుడు చిదురాల నర్సయ్య కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం తమ కుటుంబ అవసరాలకు వాడుకుంటున్న గ్యాస్ అయిపోవడంతో గ్యాస్ మొద్దును శనివారం అమర్చమని తెలిపారు. గ్యాస్ మొద్దు రెగ్యులేటర్ అమర్చడంతో గ్యాస్ వాసన వస్తుందని వివరించారు. గ్యాస్ వాసన రావడంతో రెగ్యులేటర్ను ఆఫ్ చేసేందుకు వెళ్లగా పక్కనే ఉన్న దేవుని గుడిలో దీపం వెలగడంతో లీకైన గ్యాస్ ఒక్కసారిగా మంటలు చెలరేగాయని తెలిపారు. ప్రాణ రక్షణ కోసం,ఇంట్లో ఎవరికీ నష్టం వాటిల్లకూడదని ఉద్దేశంతో మంటలు చెలరేగుతున్న గ్యాస్ మొద్దును బయటకు పడేశానని తెలిపారు. ఇదే సమయంలో ఆయన తో పాటు చిన్నారి చిదురాల రిషిక కు తీవ్రంగా గాయాలయ్యాయని తెలిపారు. పాలకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం గ్యాస్ మంటల్లో కాలిన బాధితులను హనుమకొండ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యాన్ని అందిస్తున్నారు. గ్యాస్ మంటలకు 40 శాతం గాయాలయ్యాయని ఆసుపత్రి వైద్యులు తెలిపారని నర్సయ్య కుటుంబ సభ్యులు అన్నారు. ఏజెన్సీ నిర్వాహకులు గ్యాస్ మొద్దులను కస్టమర్లకు అందజేసే టప్పుడే గ్యాస్ పిన్ను సక్రమంగా ఉందా లేదా అని చూసుకోవాల్సి ఉండగా గ్యాస్ నిర్వహకులు అంటి ముట్టనట్లుగా వ్యవహరించడంతో ప్రాణాలకే ముప్పు వాటిల్లుతుంది. అధికారుల పర్యవేక్షణ లోపిస్తుందని విమర్శలు వస్తున్నాయి.



# బోడగుట్టలో ఘనంగా నిర్వహించిన


# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాల ధారణ



కాజీపేట నవంబర్ 02 మేజర్ న్యూస్ (సూర్య) హనుమకొండ జిల్లా కాజీపేట మండలంలోని 47వ డివిజన్ పరిధిలో బోడగుట్ట మాల కుల సంఘం అధ్యక్షులు రామిళ్ళ శేఖర్ బాబు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మాలదరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అంబేద్కర్ విగ్రహ స్థాపకులు గూడెం కుమారస్వామి, బండి యాదగిరి, దాగిళ్ళ కుమార్, కొంగరి శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాల కులస్తుడు అంబేద్కర్ ఇస్టు సామాజికవేత్త మాలక్పుర సంఘ నాయకులు రామిళ్ళ శేఖర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాణ అయినటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలు లేని ఊరు అంటూ ఏదీ లేదు కానీ జయంతి వర్ధంతి లలో మాత్రమే అంబేద్కరిస్టులు గాని రాజకీయ నాయకులు గాని అభిమానులే గాని పరుగు పరుగున వచ్చి అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఫోటోలు దిగి దిగుతుంటారు. అలా కాకుండా అంబేద్కర్ భావాలను భావితరాలకు ఉపయోగపడేందుకు కులమత ప్రాంతాలకు అతీతంగా ప్రతినెల మొదటి ఆదివారం రోజున అంబేద్కర్ విగ్రహాన్ని కడిగి పూలమాలలు వేసి అంబేద్కర్ ఆలోచన విధానాలను స్మరించుకొనడానికి ఈ కార్యక్రమాన్ని మొదలు పెట్టడం జరిగింది అని అన్నారు. అనంతరం మంచాల స్వప్న మాట్లాడుతూ ప్రతి నెలలో వచ్చే మొదటి ఆదివారం రోజున అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసే కార్యక్రమం అనేది చాలా మంచి కార్యక్రమం ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, బలహీన వర్గాల ప్రజలకు ముఖ్యంగా మహిళలకు రాజ్యాంగంలో కల్పించిన హక్కులపై కులం కుశంగా చర్చించుకోవడం జరిగింది. బడుగు బలహీన వర్గాలపై జరుగుతున్న దాడులను భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను హరిస్తున్న కాలరాస్తున్న రాజకీయ పార్టీలను మరియు రాజ్యాంగబద్ధ వ్యవస్థను తప్పుపడుతూ తీవ్రంగా ఖండిస్తూ ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తలు డాక్టర్ పుచ్చల లక్ష్మీనారాయణ, కొరివి అనిల్ కుమార్, అంకేశ్వర రామచంద్రరావు, మగ్గిడి యాదగిరి, రామిల్ల విజయ, గుండాల సదానందం, సుధమల్ల ఏలేశ్వర్ రావు, మేకమల్ల శివకృష్ణ, గూడెం రాజేష్, మేకమల్ల రోహిత్ కుమార్, నేరటి రాజేష్, గూడపు శేఖర్, కొంగరి పృధ్వి, రాజశేఖర్, మగ్గిడి సుహాసిని, బైరం వసంత, రామిల్ల రాగిణి, దంతమల్ల ఉమాదేవి, నాతి ప్రియాంక, గూడెం సరోజన, సింగర్ పుష్పలీల, ఓరుగంటి రాణి తదితరులు పాల్గొన్నారు.



# ఆర్ఎంపి,పిఎంపి సంక్షేమ సంఘం పాలకుర్తి నియోజకవర్గ అధ్యక్షులుగా లొంక మల్లేశం



పాలకుర్తి నవంబర్ 02 మేజర్ న్యూస్ (సూర్య) : తెలంగాణ రాష్ట్ర ఆర్ఎంపి,పిఎంపి సంక్షేమ సంఘం పాలకుర్తి నియోజకవర్గం స్థాయి సమావేశం పాలకుర్తి మండల కేంద్రం లోని ప్రగతి విద్యా నిలయంలో ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఆర్ఎంపి%ుడ%పిఎంపి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెండోట వెంకటాచారి, మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనపురం వెంకన్న గౌడ్ పాల్గొన్నారు.అనంతరం పాలకుర్తి నియోజకవర్గం స్థాయి నూతన కమిటీని ఏర్పాటు చేశారు.పాలకుర్తి నియోజకవర్గం అధ్యక్షులు లొంక మల్లేశం,ఉపాధ్యక్షులు గా అన్నం వెంకన్న, గడ్డం రాజామల్లు, యస్ కె సలీమ్, కార్యదర్శిగా కొంగ సతీష్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా భీమయ్య, సహాయ కార్యదర్శిగా ఎం విజయకుమార్, కోశాధికారిగా ఎండి నాహిమ్, అధికార ప్రతినిధిగా సోమేశ్వరరావు, కార్యవర్గ సలహాదారులుగా దండు రమేష్, గరిగంటి ప్రభాకర్, వెంకన్న, రాంచందర్ లను ఏనుకున్నట్లు వారు తెలిపారు.

# ఘనంగా ఎమ్మెల్సీ బల్మూరి జన్మదిన వేడుకలు

- కమలాపూర్ నుండి అంబాల శనిగరం వరకు భారీ బైక్ ర్యాలీ
- శనిగరంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ ఆధ్వర్యంలో అన్నదానం



కమలాపూర్ నవంబర్ 02 మేజర్ న్యూస్ సూర్య : మాజీ ఎన్ఎస్యుఐ రాష్ట్ర అధ్యక్షులు, టి పి సి సి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూరి వెంకట్ జన్మదినం సందర్భంగా యువజన కాంగ్రెస్, ఎన్ఎస్యుఐ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి కమలాపూర్ బస్టాండ్ కూడలిలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దూడ శ్రీకాంత్, ఎన్ఎస్యుఐ హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు హనుమాన్ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి కాంగ్రెస్ పై ప్రేమ పెంచుకున్న బల్మూరి వెంకట్ అనేక విద్యార్థి సమస్యలపై పోరాటాలు నిర్వహించారని తెలిపారు. 2015 లో జరిగిన ఎన్ఎస్యుఐ ఎన్నికల్లో రాష్ట్ర అధ్యక్షులు గా పోటీ చేసి ఘన విజయం సాధించారని,2017 లో జాతీయ కార్యదర్శిగా పనిచేసిన బల్మూరి 2018 లో విద్యార్థుల మన్ననలు పొంది తిరిగి రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికయ్యారని పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం లో బాసర విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని గళం విప్పుతూ బాసర విద్యార్థులకు అండగా నిలిచి అనేక పోరాటాలు నిర్వహించారని గుర్తు చేశారు. బల్మూరి వెంకట్ అంటే విద్యార్థుల వెన్నుముక అనేలా విద్యార్థి నాయకుడిగా రాష్ట్రంలో గుర్తింపు పొందారని కొనియాడారు. విద్యార్థుల పక్షాన పోరాడిన బల్మూరి పై ఆనాటి ప్రభుత్వం ఆయన గొంతు నొక్కే ప్రయత్నం చేసి కేసులు పెట్టి జైలుకు పంపిందని గుర్తు చేశారు. 2022లో ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థుల సమస్యలు తెలుసుకోవడానికి వచ్చే సమయంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అనుమతి నిరాకరించడంతో మే 01 న ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎన్ఎస్యుఐ ఆధ్వర్యంలో నిరసన చేపట్టింది. దానికి నాయకత్వం వహించిన బల్మూరి వెంకట్ తో సహా 18 మందిపై కేసులు పెట్టి చంచల్ గూడ జైలుకు పంపించారని విషయం తెలుసుకున్న రాహుల్ గాంధీ జైలు కి వెళ్ళి బల్మూరి వెంకట్ ను పరామర్శించారని పార్టీ నమ్ముకుంటే ఢిల్లీ పెద్దలు కూడా మన దగ్గర వస్తారు అని నిరూపించిన యువ నాయకుడు వెంకట్ అని తెలిపారు. ఆయన చేసిన విద్యార్థి పోరాటాలను గుర్తించిన అధిష్టానం టిపిసిసి ఉపాధ్యక్షుడిగా, ఎమ్మెల్యేల కోట కింద ఎమ్మెల్సీగా అవకాశం కల్పించిందన్నారు. విద్యార్థి నాయకుడి నుండి రాజకీయ నాయకుడిగా ఎదిగినప్పటికీ ఆయనలో ఇంకా పోరాట తత్వం తగ్గలేదని, సాయం కోరి ఎవరొచ్చినా వారికి అందినంత సాయం చేసి అండగా నిలబడుతుంటారని కొనియాడారు. భవిష్యత్తులో అనేక పదవులు అధిరోహించాలని మా కమలాపూర్ మండల ప్రజల దీవెనలు ఎప్పుడు ఉంటాయని అన్నారు. అనంతరం శనిగరం గ్రామంలో దూడ శ్రీకాంత్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చరణ్ పటేల్, కానిపర్తి గ్రామ మాజీ సర్పంచ్ మాట్ల రవీందర్, శనిగరం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వరికోలు వెంకట్రాజ్యం,కొండ తిరుపతి,రిక్కల నారాయణ రెడ్డి, కడారి వెంకటేష్, మాట్ల రాజేష్, నిగ్గుల లింగయ్య,గూడూరు శ్రీను,కొండం ప్రభాకర్, దేశిని శ్రీను,గట్టు శ్రీధర్,మాధసి కుమారస్వామి,శనిగరపు దినేష్,మెరుగు గణేష్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# రుద్రమదేవి మహిళా మ్యాక్స్ సంఘంలో బి.దివ్య నియామకం

- సొసైటీ భూమికొనుగోలు డబ్బులు రికవరీకి అదేశాలు
- ప్రస్తుత పాలకవర్గం రద్దు...తిరిగి ఎన్నుకుంటాం
- రోజువారి కార్యక్రమాలు యధావిధి.. సభ్యులకు ఆందోళనలు వద్దు
- బి.దివ్య. సహాయక సహకార అధికారి

జనగామ టౌన్ నవంబర్ 2 మేజర్ న్యూస్ సూర్య : జనగామపట్టణంలో సహకార ట్రిబ్యునల్ జడ్జి తీర్పు మేరకు, రుద్రమదేవి మహిళా మాక్స్ సంఘంలో 7,09,87,608/- (రూపాయల ఏడు కోట్ల తొమ్మిది లక్షల ఎనభై ఏడు వేల ఆరు వందల ఎనిమిది మాత్రమే) మొత్తానికి సంబంధించి అక్రమాలు జరిగినట్లు నిర్ధారించబడినది. దీనివలన ప్రస్తుత పాలకమండలి సభ్యులు మరియు సంఘంలో పనిచేస్తున్న వారిని ఉద్యోగులను పదవుల నుండి తొలగించి వారి నుండి పై మొత్తాన్ని వసూలు చేసి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేయబడినవి. అందులో భాగంగా వారి ఆదేశాల ప్రకారం జిల్లా సహకార అధికారిగా జనగామ బి. దివ్య ని సహాయక సహకార అధికారి సంఘానికి అధికారిక నిర్వాహకురాలిగా నియమించడమైనది అని కోర్టు ఆదేశాలప్రకరం క్యాష్ లాకర్ రూమ్, చెక్ బుక్ లు సీజ్ చేశామని డి సి ఓ కోదండరాములు తెలిపారు. ఈ సందర్భంగా దివ్య మాట్లాడుతు ప్రస్తుతం కోర్టు ఆదేశాలప్రకరం మాకు నిర్వహణ బాధ్యతలు అప్పజెప్పారు. సంఘంలోని దైనందిన కార్యకలాపాలకు ఎటువంటి అంతరాయం కలగకుండా చూస్తాము. సభ్యులకు ఏలాంటి ఇబ్బందులు ఉండవని వారి యొక్క కార్యక్రమలు యధావిధిగా ఉంటాయనీ తెలిపారు. త్వరలో సభ్యులకు మీటింగ్ ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార సంఘం అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రైవేట్ డీలర్లు యూరియా బస్తాలను అధిక ధరలకు విక్రయిస్తున్నారని రైతుల ఆగ్రహం

- ప్రైవేట్ డీలర్లతో వ్యవసాయ అధికారి కుమ్మకయ్యారని రైతుల ఆరోపణ



నర్సింహులపేట నవంబర్ 2 సూర్య మేజర్ న్యూస్. ఆదివారం మండలంలోని జయపురం రైతు వేదిక వద్ద రైతులు ఆందోళన ప్రైవేట్ డీలర్లు యూరియా బస్తాలను అధిక ధరలకు విక్రయిస్తున్నారని రైతులు ఆగ్రహం.ప్రైవేట్ డీలర్లతో వ్యవసాయ అధికారులు కుమ్మక్కయ్యారని రైతులు ఆరోపణలు. యూరియా దొరకక రైతులు అవస్థ పడుతుంటే ప్రవేట్ డీలర్లు మాత్రం ఇదే అదురుగా భావించి 275 రూపాయలకు విక్రయించాల్సిన యూరియా బస్తాను 300 రూపాయలకు విక్రయిస్తూ ఒక్కొక్క యూరియా బస్తాకు 25 రూపాయలు చొప్పున రైతుల వద్ద దోసుకుంటున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.2 పరివేక్షించవలసిన వ్యవసాయ అధికారులు అందుబాటులో లేకపోవడంమా లేక తెలిసే జరుగుతుందోనని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రైవేట్ డీలర్ల ఎరువులు, పురుగు మందులు మరియు విత్తనాలు నకిలీవి తీసుకోవచ్చి రైతులకు అంటగడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఖరీఫ్ సీజన్లో ఓ ప్రైవేట్ డీలర్ ఒక రైతుకు నకిలీ విత్తనాలు ఇచ్చి నష్ట పడినందుకు విషయం బయటికి రాకుండా నష్ట పరిహారం ఇచ్చినట్టు సమాచారం. ఉన్నతాధికారులు స్పందించి రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు,పురుగు మందులు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, ఎరువులు పురుగు మందులు విత్తనాలు నకిలీ అమ్మిన వారిపై ప్రభుత్వ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు.ఈ కార్యక్రమంలో కందుల భూపాల్, సట్ల రమేష్, పిరినాకి వెంకన్న, గండి పుల్లయ్య, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# కొత్త కార్యాలయాన్ని ప్రారంభించిన అల్ తవక్కల్ టూర్స్ అండ్ ట్రావెల్స్





కాజీపేట నవంబర్ 02 మేజర్ న్యూస్ (సూర్య) హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందర చిన్న మసీదు పక్కన అల్ తవక్కల్ టూర్స్ అండ్ ట్రావెల్స్ కొత్త కార్యాలయాన్ని ప్రారంభించిన ట్రావెల్స్ యజమాని మొహమ్మద్ అబ్దుల్ వాజిద్. ఈ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మౌలానా యూసుఫ్ జాహిద్ సాహబ్ (మాజీ చైర్మన్, ఖాదీ విలేజ్ బోర్డు %ఉ% ఇండస్ట్రీస్, తెలంగాణ), మొహమ్మద్ అబ్దుల్ అలీ జుబేర్ (ఇండియన్ నేషనలిస్ట్ మూవ్‌మెంట్ ఇనం జనరల్ సెక్రటరీ), మొహమ్మద్ జిలానీ (కాంగ్రెస్ మైనార్టీ సిటీ లీడర్, బీదర్) తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యజమాని మొహమ్మద్ అబ్దుల్ వాజిద్ మాట్లాడుతూ "హజ్ మరియు ఉమ్రా ప్యాకేజీలు అత్యంత తక్కువ ధరల్లో, అందరికీ అందుబాటులో ఉండే రీతిలో అందిస్తున్నాం. సౌకర్యవంతమైన హొటల్ సౌకర్యాలను కల్పిస్తాం , సౌదీ అరేబియాలో నేరుగా తెలంగాణ ఫుడ్, వాకబుల్ డిస్టెన్స్‌లో (300-400 మీటర్లు) ఉన్న ఉత్తమ వసతి సదుపాయాలు కల్పిస్తున్నాం. లేడీస్ మరియు జెంట్స్ కోసం ప్రత్యేక గైడ్‌లతో పాటు మక్కా-మదీనా లో అన్ని సౌకర్యాలు అందించేలా సేవలు అందిస్తాం అని అన్నారు. గత మూడు సంవత్సరాలుగా మక్కా, మదీనాలో వసతి సదుపాయాలు అందిస్తున్నట్లు, ఇకపై వరంగల్, హనుమకొండ ప్రాంతాల నుంచి వెళ్లే యాత్రికులకూ మంచి సేవలు అందించాలనే లక్ష్యంగా అంతవక్కర్ టూర్స్ అండ్ ట్రావెల్స్ కార్యాలయాన్ని అందరికీ అందుబాటులో ఉండేలా స్థాపించడం జరిగింది. హజ్, ఉమ్రా యాత్రికుల కోసం విశ్వసనీయమైన సేవలు అందించే అల్ తవక్కల్ టూర్స్ అండ్ ట్రావెల్స్ హనుమకొండ సుబేదారి వద్ద ప్రారంభమైంది ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఫ్తీ మినాజ్ సాహబ్, సమియుల్లాహ్ హుసైనీ సాహబ్, మొహమ్మద్ మిన్హాజ్ సాహబ్ (జహీరాబాద్), మొహమ్మద్ అబ్దుల్లా ఫాజిల్ సాహబ్, సయ్యద్ రయీస్, సయ్యద్ ముబీన్, మొహమ్మద్ ఇమ్తియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సైన్యాన్ని అవమానించిన సీఎం వ్యాఖ్యల పై బిజెపి ఆగ్రహం

- క్షమాపణలు చెప్పకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడుతాం
- పరకాలలో బిజెపి ఆధ్వర్యంలో రాస్తారోకో



పరకాల, నవంబర్ 02, మేజర్ న్యూస్, భారత సైన్యాన్ని అవమానించిన సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యల పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ సైన్యానికి క్షమాపణలు చెప్పకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడతామని బిజెపి పరకాల రూరల్ మండల అధ్యక్షులు కాసగాని రాజ్ కుమార్, పరకాల బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి పాలకుర్తి తిరుపతి అన్నారు. ఆదివారం పరకాల లో బిజెపి ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజలను ఉద్దేశిస్తూ ఓటర్ల ను బెదిరించే విధంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఓడిపోతే ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిలిపివేస్తామని , భారత దేశ సైన్యం పట్ల అగౌరవంగా మాట్లాడడం, వారి ధైర్య సాహసాలను కించ పరిచే విధంగా , నీచమైన రాజకీయాలకు పాల్పడుతున్న సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సందర్భంగా చేసిన వాగ్దాలను 100 రోజుల్లో పూర్తి చేస్తామని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న అమలు చేయకుండా ప్రజల విశ్వాసం కాంగ్రెస్ పార్టీ కోల్పోయిందని తెలిపారు. బిజెపి పార్టీ అభ్యర్థికి ప్రజాదరణ మెండుగా ఉన్నందున జీర్ణించుకోలేక పోతున్నారని పేర్కొన్నారు. ఆపరేషన్ సింధూర్ పై బిజెపి పార్టీ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ ప్రజల దృష్టిని మళ్లించే విధంగా మాట్లాడడం సరికాదన్నారు. భారత జవాన్ల పై చేసిన అనుచిత వ్యాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆర్ పి జయంత్ లాల్ , దేవునూరి మేఘనాథ్, బెజ్జంకి పూర్ణచారి , దగ్గు విజేందర్ రావు, మార్త బిక్షపతి, , చందుపట్ల రాజేందర్ రెడ్డి, మారేడుగొండ భాస్కరాచారి, పిట్ట కిషోర్, కాగితపు చంద్ర మోహన్, చారి, దుబాసి కృష్ణ, పెండాల సుధాకర్, రజనీకాంత్, దేవరాజ్, బాబు యాదవ్, గండెబోయిన నర్సయ్య, రాజేందర్ రావు, నగేష్, సాయి కుమార్, మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.



# లాస్య ను ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు



రాయపర్తి,నవంబర్ 2 (మేజర్ న్యూస్ సూర్య): మండల కేంద్రంలోని బి ఆర్ ఎస్ నాయకులు యూసుఫ్ కుమార్తె ఎంగేజ్మెంట్ కార్యక్రమంతో పాటు మండలం లోని గట్టికల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు పనికిరా విజయ్ కుమార్ యాదవ్ కూతురు లాస్య యాదవ్ నూతన వస్త్ర పుష్పలంకరణ కార్యక్రమంలో ఆదివారం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని లాస్యను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మాజీ వైస్ ఎంపీపీ ఎనగందుల యాకనారాయణ ,ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, లేతకుల రంగా రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధులు గజావెల్లి ప్రసాద్, కోలా సంపత్,మండల పార్టీ నాయకులు పోగులకొండ వేణు, సంకినేని ఎల్లస్వామి, ఉబ్బని సింహాద్రి, దాసరి శ్రీనివాస్, చందు లక్ష్మన్,మాజీ సర్పంచ్ చిన్నాల వనజలక్ష్మి నారాయణ, గ్రామపార్టీ అధ్యక్షులు చిన్నాల శ్రీనివాస్ పాల్గొన్నారు.



# ఘనంగా శివపార్వతుల కళ్యాణం





దేవరుప్పుల నవంబర్ 02 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండలంలోని పెద్దమడుర్ గ్రామంలో శ్రీనాగేశం మహా దేవస్థానంలో కార్తీకమాసాలను పురస్కరించుకొని ఆదివారం శివపార్వతుల కళ్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్చరణల మద్య శాస్త్రోకంగా కళ్యాణాన్ని కమణీయంగా జరిపించారు. శివపార్వతుల కళ్యాణాన్ని తిలకడించడానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కళ్యాణానంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. దేవగిరి సంతోష్ శర్మ మూటకోడూరు వివేక్ శర్మ రోజ అర్చక దంపతులు గ్రామ ప్రజలందరి సహకారంతో శివ కళ్యాణం నిర్వహించడం జరిగిందని అన్నారు.

# పాలకుర్తి నూతన తహసీల్దార్‌గా శ్రీధర్

పాలకుర్తి నవంబర్ 02 మేజర్ న్యూస్ (సూర్య) : పాలకుర్తి తహసీల్దార్ గా జనగామ కలెక్టర్ కార్యాలయం లో సూపరిండెంట్ గా పని చేస్తున్న మంతాపురం శ్రీధర్ ను నియమిస్తూ శనివారం కలెక్టర్ రిజ్వాన్ షేక్ బాషా ఉత్తర్వులు జారీ చేశారు. పాలకుర్తి తహసీల్దార్‌గా పనిచేసిన నాగేశ్వరచారీ అక్టోబర్ 31 శుక్రవారం పదవీవిరమణ పొందడంతో పాలకుర్తి తహసీల్దార్ గా శ్రీధర్ ను నియమించగా పదవి బాధ్యతలు స్వీకరించారు.

# శ్రీ సోమేశ్వరాలయంలో కార్తీక దీపోత్సవం



పాలకుర్తి నవంబర్ 02 మేజర్ న్యూస్ (సూర్య) : శ్రీ సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో కార్తీక మాస ఉత్సవాల్లో భాగంగా ఆదివారం కార్తీక దీపోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తులు కార్తీక దీపాలు వెలిగించారు. దీపోత్సవంలో పాల్గొన్న మహిళలకు తాంబూలం, ప్రసాదం వాయినంగా అర్చకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ సల్వాది మోహన్ బాబు,ఆలయ ప్రధాన అర్చకులు దేవగిరి లక్ష్మన్న, సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, డీవీఆర్ శర్మ, దేవగిరి అనిల్ కుమార్, మత్తగజం నాగరాజు, సిబ్బంది ,భక్తులు పాల్గొన్నారు.

# అద్భుతంగా దామోదర కళ్యాణ మహోత్సవం





హన్మకొండ, నవంబర్ 2, మేజర్ న్యూస్ సూర్య: శ్రీ మహాలక్ష్మి దేవాలయం గోపాలపురంలో కార్తీక మాస ఉత్సవాలలో భాగంగా తులసీ దామోదర కళ్యాణ మహోత్సవం అద్భుతంగా జరిగింది. చాలా మంది హాజరైన భక్తులు. ఇట్టి కార్యక్రమాన్ని కనులవిందుగా ఆలయ అర్చకులు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భక్తులందరితో పాటు ,ఆలయ కమిటీ చైర్మన్ శ్రీ సిరంగి సరిత సునీల్ కుమార్ మరియు సృజన , సతీష్, జ్యోతి, రాణి మరియు భక్తులందరూ కూడా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.